https://www.sreechakranews.com

# శ్రీచక్ర



సంపుటి 7 | సంచిక 233 | కర్నూలు | ఆదివారం, 7 జనవరి 2024

SREECHAKRA TELUGU DAILY

పేజీలు 10 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad



# అంగన్‌వాడీల సమ్మెపై ఉక్కుపాదం

- ఎస్మా ప్రయోగిస్తూ ఉత్తర్వులు జారీ
- ఆరు నెలలపాటు సమ్మె నిషేధిస్తూ ఆదేశాలు

అమరావతి, జనవరి6(శ్రీచక్ర) :

సుమారు నెల రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీల ఉద్యమంపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. వారిపై ఎస్మా ప్రయోగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆరునెలల పాటు ఎలాంటి సమ్మెలు, ఆందోళనలు చేయొద్దని ఆదేశాల్లో పేర్కొంది. సమస్యల పరిష్కారం కోసం గత 26 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై జగన్ సర్కార్ ఉక్కుపాదం మోపింది. అంగన్వాడీల సమ్మెపై సర్కార్ ఎస్మా అస్త్రాన్ని ప్రయోగించింది. అంగన్వాడీల సమ్మెను నిషేధిస్తూ శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వారిని అత్యవసర సర్వీసు కిందకు తీసుకొస్తూ జీవో జారీ చేసింది. ఆరు నెలలు పాటు సమ్మె నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకుంది.

2



# ఎస్మాకు భయపడేది లేదు

**మరో నెలయితే మీరే ఉండరు**

**అంగన్‌వాడీల విస్పష్ట ప్రకటన**

విజయవాడ, జనవరి6(శ్రీచక్ర) :

అంగన్వాడీల సమ్మెపై ఏపీ ప్రభుత్వం ఎస్మా ప్రయోగిస్తూ జీవో జారీ చేసింది. ప్రభుత్వం ఎస్మా ప్రయోగించడాన్ని అంగన్వాడీలు తీవ్రంగా ఖండించారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నేతలు మాట్లాడుతూ.. 26 రోజులుగా సమ్మె చేస్తున్నామని.. ప్రభుత్వానికి తాము గుర్తు రాలేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం ప్రయోగించిన ఎస్మాకు భయపడేది లేదని స్పష్టం చేశారు. తాము వేతనాలు, హక్కుల కోసం పోరాడుతున్నామన్నారు. అంగన్వాడీలకు అత్యవసర సర్వీసులు వర్తించవన్నారు. ఫౌష్టికాహారం గర్భిణీలకు ఎంత అవసరమో అంగన్వాడీలకు అంతే అవసరమన్నారు. 'ఆరు నెలల పాటు నిరసనలు, ధర్నాలు చేయవద్దని చెప్పడానికి మీరు ఆరు నెలలు ప్రభుత్వంలో ఉండాలి కదా. మాకు ఆరునెలల సమయం.. మహా అయితే నెల రోజుల పాటు మీరు అధికారంలో ఉంటారు. మీ ఎస్మాలకు భయపడేది లేదు.. మా సమ్మె ఆగదు... అవసరమైతే లీగల్‌గానే ఎదుర్కొంటాం. ప్రభుత్వం చర్చలకి పిలవాలి.. మా వేతనాల సమస్యలను పరిష్కరించాలని లేకుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తాం. రేపు రాష్ట్ర వ్యాప్తంగా జీవో కాపీలను దగ్ధం చేసి నిరసన తెలుపుతాం అని యూనియన్ నేతలు స్పష్టం చేశారు.

# ఎస్మా ప్రయోగం దారుణం: లోకేశ్



అమరావతి, జనవరి6(శ్రీచక్ర) :

తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గత 26 రోజులుగా ఆందోళన చేస్తున్న అంగన్వాడీలపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించడంపై టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జీవో నెం.2ను తక్షణమే ఉపసంహరించుకోవాలని.. అంగన్వాడీల ఉద్యమానికి టిడిపి పూర్తి మద్దతిస్తుందని చెప్పారు. అమ్మనే గెంటేసిన వ్యక్తికి అంగన్వాడీల విలువ ఏం తెలుసని విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని నిరసన చేయడం కూడా నేరమేనా? అని ప్రశ్నించారు. జగన్ అహంకారానికి, అంగన్వాడీల ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న ఈ యుద్ధంలో అంతిమంగా ఉద్యోగులే విజయం సాధిస్తారని అన్నారు.

## 9,10,11 తేదీల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్రలను విజయవంతం చేయాలి

2

# తెలుగుదేశం వద్దనుకున్నప్పుడు నేనెందుకు?

- పార్టీకి, ఎంపీ పదవికి రాజీనామా చేస్తా
- విజయవాడ ఎంపీ కేశినేని నాని సంచలన ప్రకటన

విజయవాడ, జనవరి6(శ్రీచక్ర) :

విజయవాడ ఎంపీ కేశినేని సంచలన ప్రకటన చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు తన పార్టీకి అవసరం లేదని భావించిన తర్వాత తాను ఆ పార్టీలో కొనసాగడం భావ్యం కాదని భావిస్తున్నట్టు విజయవాడ ఎంపీ కేశినేని నాని తెలిపారు. త్వరలోనే ఢిల్లీకి వెళ్లి తన లోక్‌సభ సభ్యత్వంతో పాటు పార్టీకి సైతం రాజీనామా చేస్తానని ప్రకటించారు. 'చంద్రబాబు నాయుడు గారు పార్టీకి నా అవసరం లేదు అని భావించిన తరువాత కుడా నేను పార్టీలో కొనసాగటం కరెక్ట్ కాదు అని నా భావన కాబట్టి త్వరలోనే ఢిల్లీ వెళ్లి లోకసభ స్పీకర్ గారిని కలసి నా లోకసభ సభ్యత్వానికి రాజీనామా చేసి ఆ మరుక్షణం పార్టీకి రాజీనామా చేస్తానని అందరికీ తెలియ చేస్తున్నాను' అని నాని ఎక్స్ వేదికగా తెలిపారు. నిన్నటి నుంచి కేశినేని నాని సంచలనాలకు తెరదీస్తున్నారు. ఫేస్‌బుక్ వేదికగా నిన్న ఎంపీ కేశినేని నాని ఒక పోస్ట్ పెట్టారు. విజయవాడ ఎంపీ అభ్యర్థిగా వచ్చే ఎన్నికల్లో వేరే వారికి అవకాశం ఇస్తామని చంద్రబాబు చెప్పారని నాని తెలిపారు. ఈ మేరకు తనకు గురువారం సాయంత్రం టీడీపీ నేతల ఆలపాటి రాజా, నెట్టేం రఘురాం, కొనకళ్ళ నారాయణ వచ్చి చెప్పారని వివరించారు. తిరువూరులో చంద్రబాబు పాల్గొనే సభా నిర్వహణ బాధ్యతలను కూడా వేరే వారికి అప్పగించినట్లు చెప్పారని కూడా పేర్కొన్నారు. తనను జోక్యం చేసుకోవద్దని కూడా చెప్పారని నాని తెలిపారు.



ఈ క్రమంలోనే నేడు రాజీనామా చేయబోతున్నట్టు ఎక్స్ వేదికగా తెలిపారు. ఇదిలావుంటే చందర్లపాడు మండలంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని నాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలోనే తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేస్తున్నానన్నారు. లోక్‌సభ స్పీకర్ అనుమతి కోరానని.. స్పీకర్ అపాయింట్‌మెంట్ ఇస్తే అప్పుడు వెళ్లి ఎంపీ పదవికి రాజీనామా చేస్తానన్నారు. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేస్తానన్నారు. ఎంపీ పదవికి, పార్టీకి రాజీనామా చేసి అనుచరులతో సమావేశమై భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తానని కేశినేని నాని అన్నారు. ఆపై మావాళ్ళు ఏం చెయ్యమంటే అదే చేస్తానన్నారు. ఇందులో తన సొంత నిర్ణయం ఉండదని కేశినేని నాని తెలిపారు. తాను ఏం చేసినా పారదర్శకంగా చేస్తానన్నారు. ఏ నిర్ణయం తీసుకున్నా తెల్లవారు జామున పోస్ట్‌లో పెడుతున్నానన్నారు. దాన్ని మీడియా ఫాలో అవ్వటమేనని.. రోజూ ప్రశ్నలకు సమాధానం చెప్పలేనన్నారు. ఇక్కడ ప్రజల కోసం, ప్రాంతం కోసం పనిచేశానన్నారు. ప్రజలను, తనతో ఉన్న వాళ్ళను వదిలేసి నిర్ణయాలు తీసుకోలేనని కేశినేని నాని తెలిపారు.

## ప్రాజెక్టుల ఘనత వైఎస్‌దే : అవినాశ్‌రెడ్డి

2

# పార్లమెంట్ ఎన్నికల వరకు పీసీసీ చీఫ్ రేవంతే

- అప్పడే మార్చే ఆలోచన లేని కాంగ్రెస్
- ఎన్నికల్లో ఎక్కువ ఎంపి సీట్లు సాధించడమే లక్ష్యం

2

# నేడు బంగ్లా పార్లమెంట్ ఎన్నికలు

- ఏర్పాట్లు పూర్తి చేసిన ఈసీ

ధాకా, జనవరి6(శ్రీచక్ర) :

బంగ్లాదేశ్ 12వ పార్లమెంట్ ఎన్నికలు ఆదివారం జరిగనున్నాయి. ఇందుకోసం ప్రచారం శుక్రవారంతో ముగిసింది. వాగ్దానాల వరద, రాజకీయ నాయకుల విమర్శలు, ప్రతి విమర్శలకు తెరపడింది. ఈ ఎన్నికలు ప్రాథమికంగా ఏకపక్షంగా జరగనున్నాయి. అయినా ప్రజల్లో ఆ ఎన్నికల మూడ్ పెద్దగా కనిపించడం లేదు. ప్రధాన ఎన్నికల కమిషనర్‌కాజీ హబీబుల్ అవల్ జాతిని ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఇప్పటికే పాతుకుపోయిన రెండు పార్టీల రాజకీయ వ్యవస్థను బద్దలు కొట్టకుండా దేశ రాజకీయ పరిస్థితిలో మార్పు సాధ్యం కాదని పలువురు పరిశీలకులు భావిస్తున్నారు. ఎన్నికల్లో అభ్యర్థులు వాస్తవిక సమాచారాన్ని వెల్లడించుకుండా దాచి పెడుతున్నారు. తద్వారా దేశ ప్రజలను అంధకారంలో ఉంచుతున్నారు. దీంతో ప్రజలు అయోమయంలో పడి ఎన్నికల పట్ల విశ్వాసం కోల్పోతున్నారు. ఒకసారి అధికారంలో ఉన్నవారు అధికారాన్ని వదులుకోరు. తమ వద్ద పోగుపడిన సంపదను కాపాడుకోవడంతోపాటు భవిష్యత్తులో మరిన్ని సంపదలను నిర్మించుకోవాలనే లక్ష్యంతో ముందుకు వస్తారు. రాజకీయాలను 'నిజాయితీ లేని బ్యూరోక్రాట్లు, వ్యాపారవేత్తలు రాజకీయ నాయకుల కూటమి' చేతుల్లో దేశం బందీ అయిందని ఈ పరిస్థితి మార్చేందుకు ఎన్నికలే సరైన మార్గమని పరిశీలకులు పేర్కొన్నారు.

# 9,10,11 తేదీల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్రలను విజయవంతం చేయాలి



● జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన

**కర్నూలు జనవరి 6(శ్రీచక్ర) :**

జిల్లాలో ఈ నెల 9, 10, 11 తేదీల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాల్లో కేంద్ర ఆరోగ్య శాఖా మంత్రి పాల్గొననున్న సందర్భంగా విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జిల్లాలో నాలుగు చోట్ల వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. ఈనెల 9వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు కర్నూల్ రూరల్ మండలం గార్గేయపురం లోను, పదవ తేదీన ఉదయం నందవరం మండల కేంద్రంలోనూ, మధ్యాహ్నం హొళగుంద మండలం గజ్జేహల్లి లోను, 11వ తేదీన తుగ్గలి మండలం పగిడిరాయి గ్రామంలో ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాల్లో మంత్రి పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. కేంద్ర మంత్రి ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న సందర్భంగా పౌరసరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, బ్యాంకింగ్ రంగాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రదర్శిస్తూ స్టాళ్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఉజ్వల, ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, ఆయుష్మాన్ భారత్, జన ఔషధి,సాయిల్ హెల్త్ కార్డ్స్, పీఎం కిసాన్, పీఎం పోషణ్ అభియాన్, పీఎం ఆవాస్ యోజన, పీఎం కిసాన్, ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన, స్వమిత్వ, జీవనజ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన, తదితర కేంద్ర ప్రభుత్వ పథకాలను స్టాళ్లలో వివరించే విధంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులను సమావేశాలకు తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. జడ్పీ సీఈవో ఈ కార్యక్రమానికి నోడల్ ఆఫీసర్స్ గా ఉన్నందున ఈ కార్యక్రమాలను పర్యవేక్షించాలన్నారు..అలాగే సంబంధిత ఎంపీడీవో, తహసిల్దారు వేదిక, ఇతర ఏర్పాట్లను చూసుకోవాలన్నారు. ప్రోటోకాల్ ప్రకారము సమావేశాలను సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జడ్పి సీఈవో నాసర రెడ్డి, ఆర్డీవో హరి ప్రసాద్, పంచాయతీరాజ్ ఎస్ ఈ సుబ్రహ్మణ్యం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, డి ఎం హెచ్ ఓ రామ గిడ్డయ్య, హౌసింగ్ పిడి సిద్ధ లింగమూర్తి, ఐసిడిఎస్ పిడి వెంకట లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

**పెద్దకడబూరు, జనవరి 6 (శ్రీచక్ర) :**




ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు పెండింగ్ లో ఉన్న వేతనాలు మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పెద్దకడబూరు గ్రామంలోని సిపిఐ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కుమ్మరి చంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రాలయం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో పని చేస్తున్న ఉపాధి కూలీలకు 15 రోజుల కొక్కసారి ఇవ్వవలసిన వేతనాలను 3 నెలల గడచినా కూలీల ఖాతాల్లో జమ కాలేదని విమర్శించారు. దీంతో కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను ఇతర శాఖలకు మల్లించడం విచారకరమన్నారు. కూలీలకు పనులు లేక ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పీడీ స్పందించి తక్షణమే కూలీలు వలసలు వెళ్లకుండా ఉపాధి పనులను ప్రారంభించాలని డిమాండ్. మస్టర్లలో బినామీ పేర్లను నమోదు చేసుకొని దర్జాగా ప్రభుత్వ సొమ్మును కాజేస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయ, సిపిఐ సీనియర్ నాయకులు మాబు హుస్సేన్, నాగరాజు, మారెన్న, చిన్నోడు,పెద్దన్న, బాబు, రామాంజిని, నర్సింహులు, చిన్నన్న, భాష తదితరులు పాల్గొన్నారు.

## టి.జి భరత్ గెలుపు కోసం కృషి చేస్తామని టీజీవి ట్రేడ్ యూనియన్ తీర్మానం




**కర్నూలు, జనవరి 6 (శ్రీచక్ర):**

రానున్న ఎన్నికల్లో కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్ టి.జి భరత్ గెలుపు కోసం కృషి చేస్తామని టీజీవి ట్రేడ్ యూనియన్ తీర్మానం చేసింది. శనివారం మౌర్య ఇన్ లో టీజీవి ట్రేడ్ యూనియన్ అనుబంధ సంఘాల నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నేతలంతా కలిసి రానున్న ఎన్నికలపై చర్చించారు. టి.జి భరత్ ను గెలిపించేందుకు అందరూ ముందుకు రావాలని నిర్ణయించారు. ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు బాలయ్య మాట్లాడుతూ కర్నూలుకు మంచి చేసేందుకు రాజకీయాల్లో ఉన్న టిజి భరత్ నాయకత్వం బలపర్చుకుందామని నేతలంతా చెప్పారన్నారు. యూనియన్ తరుపున శక్తి వంచన లేకుండా కష్టపడాలని నిర్ణయించినట్లు చెప్పారు. త్వరలోనే అన్ని విభాగాల నాయకులు, సభ్యులు కలిసి కార్యాచరణ తయారుచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు శేషగిరి శెట్టి, కార్యదర్శి రవి కుమార్, యేసన్న, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు

● వైసీపీ యువనేత ప్రదీప్ రెడ్డి

**పెద్దకడబూరు, జనవరి 6 (శ్రీచక్ర) :**



అర్హులైన పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ప్రదీప్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం పెద్దకడబూరు గ్రామంలోని సచివాలయం - 1 పరిధిలో మూడవ రోజు గ్రామ సర్పంచ్ రామాంజనేయులు ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదీప్ రెడ్డితోపాటు వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, సచివాలయ జేఏసీ కన్వీనర్ రవిచంద్రారెడ్డి, మాజీ రఘురామ్, వైసీపీ నాయకులు గజేంద్రరెడ్డి, పూజారి ఈరన్న, శివరామిరెడ్డి, విజేయేంద్రరెడ్డి, నవీన్ రెడ్డి, తిక్కన్న, ముక్కరన్న, అర్లప్ప ప్రతి గడపకు వెళ్లి జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, వాటి లబ్ధి గురించి అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉండి పథకాలు అందకపోతే తన దృష్టికి తీసుకొని రావాలని, తప్పకుండా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. దేశ చరిత్రలోనే అర్హులైన వారందరికీ రాజకీయాలకు అతీతంగా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకే సంక్షేమ ఫలాలను జమ చేయడం ఒక్క ఏపీలో జరుగుతుందన్నారు. అందులోనూ మహిళా సాధికారత కోసం ప్రతి పథకం మహిళలకే అందేలా కృషి చేశారని గుర్తు చేశారు. టీడీపీ మరోమారు ఆరు గ్యారెంటీలు పేరుతో మీ ముందుకు వస్తుందని, ఇచ్చిన మాట మీద నిలబడే వ్యక్తిత్వం చంద్రబాబుకు లేదని, ఆరు గ్యారెంటీలను నమ్మి మరోమారు మోసపోవద్దని కోరారు. మీ వెన్నంటి ఉండే బాలనాగిరెడ్డిని మరోమారు మంత్రాలయం ఎమ్మెల్యేగా, జగన్ ను మళ్లీ సీఎంగా ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ సీఎంగా జగన్ ను దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ జనార్ధన్, ఆర్ఐ మహేష్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## భవిష్యత్తుకు బాబుతోనే గ్యారెంటీ

టీడీపీ ఇంచార్జీ తిక్కారెడ్డి

**పెద్దకడబూరు, జనవరి 6 (శ్రీచక్ర) :**



రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు టీడీపీ అధినేత చంద్రబాబుతోనే గ్యారెంటీ అని మంత్రాలయం టీడీపీ ఇంచార్జీ తిక్కారెడ్డి, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి భరోసా ఇచ్చారు. శనివారం పెద్దకడబూరు మండలంలోని బాపులదొడ్డి, గవిగట్టు గ్రామాలలో టీడీపీ నేతలు నర్సిరెడ్డి, బసయ్యల ఆధ్వర్యంలో భవిష్యత్తుకు బాబు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తిక్కారెడ్డి, రమాకాంతరెడ్డిలతోపాటు టీడీపీ మండల అధ్యక్షుడు బసలదొడ్డి ఈరన్న ఆయా గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించిన ఆరు సంక్షేమ పథకాలు గురించి, వాటి లబ్ధి గురించి వివరించారు. మహాశక్తి ద్వారా తల్లికి వందనం పేరుతో చదువుకునే పిల్లలకు ఒక్కొక్కరికి రూ. 15 వేలు, ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్లు పైబడిన స్త్రీలకు నెల రూ. 1500, దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు రూ. 20 వేలు సాయం అందిస్తారని తెలిపారు. యువగళం పేరుతో 20 లక్షల మంది యువతకు ఉపాధి, నిరుద్యోగులకు యువగళం నిధి నుంచి నెలకు రూ. 3వేలు నిరుద్యోగ భృతి, బీసీలకు రక్షణ చట్టం, ఇంటింటికి రక్షిత మంచినీటి పథకం, పేదలను సంపన్నులను చేసే పథకాలను చంద్రబాబు అమలు చేస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దశరథ రాముడు, మాజీ ఎంపీటీసీ ఈరన్న, మీ సేవ ఆంజనేయులు, తలారి అంజీ, వీరేష్ గౌడ్, సత్యన్న, పీకలబెట్ట ఈరన్న, నాగరాజు, నర్సింహులు, బంగారయ్య, కర్రెన్న, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలపై ఎస్మా సరికాదు

ఆర్టీఐ జిల్లా అధ్యక్షులు పెద్ద యల్లప్ప

**పెద్దకడబూరు, జనవరి 6 (శ్రీచక్ర) :**



వేతనాలు పెంచాలని కోరుతూ 26 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై ప్రభుత్వం ఎస్మా ప్రయోగించటం సరికాదని ఫోరమ్ ఫర్ ఆర్టీఐ జిల్లా అధ్యక్షులు అల్వాల పెద్ద యల్లప్ప అన్నారు. శనివారం పెద్ద కడబూరులో ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల డిమాండ్లు ఏవైతే న్యాయపరంగా ఉన్నాయో వాటిని పరిష్కరించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం, న్యాయస్థానం తీర్పు అమలు, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నెరవేర్చటం తదితర న్యాయపరమైన డిమాండ్ల కోసం సమ్మె చేసిన అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగించడం పిచ్చుకపై బ్రహ్మాస్త్రం ప్రయోగించడమేనని అన్నారు. ఇది ప్రభుత్వం చేతకానితనానికి నిదర్శనం ఆరోపించారు. అంగన్వాడీలతో చర్చలు జరిపి వారికి న్యాయం చేయాలన్నారు. ప్రస్తుతం పెరిగిన నిత్యవసరాల ధరలకు, వారికి ఇస్తున్న జీతానికి పొంతన లేదన్నారు. ఆకలి మంటలతో ఊడిగం చేస్తున్న అంగన్వాడీలకు న్యాయం చేయాలని కోరారు. చర్చలతో సమస్య పరిష్కరించాలి తప్ప ఇలా పిచ్చుకపై ఎస్మా బ్రహ్మాస్త్రం వేయటం సరికాదన్నారు. దీనిపై ప్రజాప్రతినిధులు, మేధావులు, పాలకులు, అధికారులు పునరాలోచించాలన్నారు.

## విద్యార్థులకు ట్యాబులు పంపిణీ

**పెద్దకడబూరు, జనవరి 6 (శ్రీచక్ర) :**



పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు శనివారం మాజీ ఎంపీటీసీ యల్లప్ప, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ బొడ్డన్న చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ యల్లప్ప మాట్లాడుతూ విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ట్యాబులు అందజేస్తున్నారని గుర్తు చేశారు. ట్యాబుల వినియోగాన్ని శిక్షణ పొందిన ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా జగన్ మార్చారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, వాలెంటీర్లు పాల్గొన్నారు.

## సీఎం జగన్‌కు మంచి బుద్ధి ఇవ్వాలని అంగన్వాడీలు ప్రార్థనలు

**పెద్దకడబూరు, జనవరి 6 (శ్రీచక్ర) :**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మంచి బుద్ధి ప్రసాదించాలని అంగన్వాడీలు పెద్దకడబూరులోని చర్చిలు, మసీదులు, దేవాలయాల్లో శనివారం ప్రత్యేక ప్రార్థనలు, పూజలు నిర్వహించారు. ఎన్నికల ముందు అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలా సీఎం జగన్ కు మంచి బుద్ధి ప్రసాదించమని ఆ భగవంతులను వేడుకొన్నారు. చాలీ చాలని వేతనాలతో కుటుంబ జీవనం భారమవుతుందని 26 రోజులు అంగన్వాడీలు నిరవధిక సమ్మెలో భాగంగా వివిధ రీతులలో నిరసనలు తెలుపుతున్నా, స్పందించిని వైసీపీ ప్రభుత్వం అంగన్వాడీలపా ఎస్మా ప్రయోగిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తుందని అంగన్వాడీ సంఘం మండల నాయకురాళ్లు జయమ్మ, రత్నమ్మ, సుకన్య, థెరిసమ్మ, వెంకటలక్ష్మి, ఆదిలక్ష్మీ విమర్శించారు. అంగన్వాడీలకు నెలకు రూ. 26 వేలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించేంత వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా స్పోర్ట్స్ & గేమ్స్ మీట్‌ను ప్రారంభించిన... అడిషనల్ ఎస్పీ అడ్మిన్ టి. సర్కార్, ఎఆర్ అడిషనల్ ఎస్పీ జి. నాగబాబు

● ఫిజికల్ ఫిట్ నెస్‌కు, మానసిక ఉల్లాసానికి క్రీడలు చాలా అవసరం

**కర్నూలు, జనవరి 6(శ్రీచక్ర) :**



శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో కర్నూలు జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ పర్యవేక్షణలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ టి. సర్కార్, ఎఆర్ అడిషనల్ ఎస్పీ జి. నాగబాబులు జిల్లా స్పోర్ట్స్ & గేమ్స్ మీట్ ను ప్రారంభించారు. ఈ సంధర్బంగా మొదటి రోజు పోలీసు క్రీడాకారులు కవాతు నిర్వహించి అడిషనల్ ఎస్పీ అడ్మిన్ టి. సర్కార్, ఎఆర్ అడిషనల్ ఎస్పీ జి. నాగబాబు లకు పోలీసు క్రీడాకారులు గౌరవవందనం చేశారు. ఈ సంధర్బంగా అడిషనల్ ఎస్పీలు మాట్లాడారు. ఈ రోజు కర్నూలు జిల్లా స్పోర్ట్స్ & గేమ్స్ మీట్ ను ప్రారంభించడమైనదన్నారు. సంవత్సరం పాటు పోలీసు విధులు నిర్వహించి మానసిక ఒత్తిడిని జయించడానికి, ఒక ఆడవిడుపు లా క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని ప్రతి సంవత్సరం ఈ క్రీడలు నిర్వహిస్తామన్నారు. జిల్లాలోని కర్నూలు, ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ల పోలీసులతో పాటు ఆర్మడు రిజర్వుడు పోలీసులు మొత్తం 105 మంది పాల్గొన్నారు. ఈ క్రార్యక్రమంలో కర్నూలు సబ్ డివిజన్ డిఎస్పీ విజయశేఖర్, ట్రైనీ డిఎస్పీ భావన, ఎఆర్ డిఎస్పీ ఇలియాజ్ భాషా, సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# కడప నగరపాలక సంస్థ వద్ద వంట వార్పు కార్యక్రమం



కడప సిటీ, జనవరి 6 (శ్రీచక్ర) :

కడప నగర పాలక సంస్థలో మునిసిపల్ కార్మికుల సమ్మె సందర్భంగా నగర పాలక సంస్థ వద్ద ఏపీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో "వంట వార్పు"కార్యక్రమంలోముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జీ. వేణుగోపాల్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు గత కొన్ని రోజుల నుంచి నిరవధిక సమ్మెను కొనసాగిస్తున్నప్పటికీప్రభుత్వ వైఖరి ఏమీ మారలేదు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వము కళ్ళు తెరిచి సమ్మె చేస్తున్నటువంటి వర్కర్ల యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. వర్కర్ల యొక్క న్యాయమైన డిమాండ్లు నెరవేరే అంతవరకు సమ్మె విరమించేది లేదుఅన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జి వేణుగోపాల్, ఏఐటి యూసి నాయకులు పాల్గొన్నారు.

# సంజీవరాయ ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే రాచమల్లు

- ఆలయ నిర్మాణానికి కామన్ గుడ్ ఫండ్ కింద 3.55 కోట్ల మంజూరు
- అద్భుతంగా ఆలయ పునర్నిర్మాణం చేస్తామన్న ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు డిసెంబర్.6(శ్రీచక్ర) :



మండలంలోని వెల్లాల గ్రామంలో వెలసిన సంజీవ రాయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి శనివారం భూమి పూజ చేసి శిలా పలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ,చరిత్ర ఆధారంగా సాక్షాత్తు సంజీవరాయ స్వామి నడిచిన నేల వెల్లాల పుణ్యక్షేత్రమని, అటువంటి మహానుభావుని ఆలయ పునః నిర్మాణం చేయడం అదృష్టంగా భావిస్తున్నామని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. ఆలయ పునర్నిర్మాణానికి దేవదాయ శాఖ కామన్ గుడ్ ఫండ్ కాంట్రిబ్యూషన్ తో కలిపి 3.55 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారని, క్రమిపీ శిథిలావస్థకు చేరుకుంటున్నా ఈ ఆలయం భగవంతుని సంకల్పంతో పునర్నిర్మాణం చేస్తున్నామన్నారు .ఈ ప్రాంతంలో ఎక్కడ లేనివిధంగా ఆలయ నిర్మాణం జరగబోతుందని, గతంలో ప్రొద్దుటూరు పర్యటనకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి సంజీవరాయస్వామి ఆలయం పునర్నిర్మాణం చేయాలని చెప్పడం జరిగిందని, జగనన్న నిధులు మంజూరుకు హామీ ఇచ్చారని, ఆ మేరకు స్వయంగా తామే ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించి అంచనాలు సంబంధించిన దస్త్రం ఆమోదం అయ్యేటట్లుగా ప్రయత్నం చేశామన్నారు. ఈ ఆలయ నిర్మాణానికి అన్ని సక్రమంగా పనులు జరిగాయని టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయి శ్రీ సంజీవరాయ స్వామి ఆలయ పునఃనిర్మాణం చేసేందుకు మార్గం సుగమం అయిందని, బాలాలయం చేసి వీలైనంత తొందరగా పనులు జరుగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే రాచమల్లు ధన్యవాదాలు తెలిపారు .అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి సతీమణి రమాదేవి సంజీవరాయ స్వామికి నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు .అనంతరం చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు మహిళలు వైసిపి నాయకులు కార్యకర్తలకు ఎమ్మెల్యే రాచమల్లు ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహస్వామి కళ్యాణమండపంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, జెడ్పిటిసి సభ్యురాలు జి రెడ్డి అంజని కుమారి, ఎంపీపీ సాత్రి సలోమి, వైసీపీ మండల అధ్యక్షులు గుద్దేటి రాజారాంరెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ కానాల విజయలక్ష్మి, ఈవో బి..వి. నరసయ్య ,ఆలయ సీనియర్ అసిస్టెంట్ రామ మోహన్, సచివాలయం కన్వీనర్ వెలవలి శేఖర్ రెడ్డి, గోపల్లె సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, మండల వైసీపీ నాయకులు కానాల బలరామిరెడ్డి, ముడియం గౌతంరెడ్డి, మధుసూదన్ రెడ్డి, శివశంకర్ రెడ్డి, జ్ఞానానందం చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తమ సమస్యలు పరిష్కరించకుండా ఎస్మా ప్రయోగించడం చాలా బాధాకరం

- అంగన్వాడి కార్యకర్తలు

ప్రొద్దుటూరు, జనవరి 6(శ్రీచక్ర):



తహసిల్దార్ కార్యాలయం వద్ద 26వ రోజు శనివారం అంగన్వాడీల రిలేదీక్షలు ప్రారంభించారు. ఈ దీక్షలను ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ 26 రోజుల నుంచి అంగన్వాడీలు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించకపోగా ఎస్మా చట్టం తీసుకువచ్చి అంగన్వాడీలను చిన్నచూపు చూడడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో మహిళలు సంతోషంగా ఉంటేనే పరిపాలన కూడా సజీవుగా సాగుతుందని వారు అన్నారు. కన్నీరు పెట్టుకుంటే ప్రభుత్వాలు భస్మం అయిపోతాయన్నారు. ఇప్పటికే మినిస్టర్లు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పార్టీ వదిలిట్టి పారిపోతున్నా పరిస్థితి అర్థం కాకపోవడం బాధాకరమన్నారు. అంగన్వాడీలు జీతాలు సరిపడడం లేదని, కుటుంబాలను పోషించుకోవాలంటే భారంగా ఉందఉందని, సుప్రీంకోర్టు ఆర్డర్ ప్రకారము 26వేల వేతనాలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కావాలని ఆందోళన చేస్తుంటే వారిని అణిచివేయాలనుకోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఎస్మా చట్టమే కాదు తమ ప్రాణాలు తీసిన కూడా తమ జీతాలు పెంచుకోకుండా సమ్మె విరమించేది లేదని హెచ్చరించారు. ఈ దీక్షలకు మద్దతుగా అంగన్వాడీ యూనియన్ కార్యదర్శి సుబ్బలక్ష్మి నాగలక్ష్మి రాజి సునీత పద్మ కృష్ణవేణి నిర్మల విజయ గురుదేవి శివమ్మ మరియు అర్బన్ సెంటర్లు అంగన్వాడీలు సిఐటియు కార్యదర్శి విజయ్ కుమార్ ఆటో యూనియన్ కార్యదర్శి శేఖర్ పాల్గొన్నారు.

# డెమో రైలు పొడిగించారని స్వీట్లు పంచిన బీజేపీ నాయకులు

ప్రొద్దుటూరు, జనవరి 6 (శ్రీచక్ర) :



నంద్యాల – కడప డెమో రైలు జనవరి 6 నుంచి రేణిగుంట వరకు పొడిగించారని స్థానిక బిజెపి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రొద్దుటూరు రైల్వే స్టేషన్ ద్వారా నంద్యాల నుంచి కడపకు వెళ్లేటువంటి డెమో రైలు 6 జనవరి నుంచి రేణిగుంట వరకు పొదిగించిన సందర్భంగా ప్రొద్దుటూరు వాసి, బిజెపి జాతీయ కార్యదర్శి వై సత్య కుమార్ కేంద్ర రైల్వే మినిస్టర్ అశ్విన్ వైష్ణవ్, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి ద్వారా ఈ విషయం గురించి చర్చించగా శనివారం నుంచి కడప వరకే తిరిగే రైలు రేణిగుంట వరకు పొడిగించారని వివరించారు. ఈ సందర్భంగా దీనికి సహకరించిన కేంద్ర రైల్వే మినిస్టర్ మరియు పర్యాటక శాఖ మంత్రి, భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యదర్శి వై సత్య కుమార్ కి ప్రొద్దుటూరు ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రొద్దుటూరు రైల్వే స్టేషన్ నందు డెమో రైలు రాగానే రైలు నందు ఉన్న లోకో పైలట్ కి మరియు రైలు ప్రయాణికులకు స్వీట్లు పంచి శుభవార్త తెలిపారు. అలాగే రైల్వే సిబ్బందికి కూడా స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు రైల్వే స్టేషన్ కన్సల్టేటివ్ కమిటీ సభ్యులు వై నరేష్ కుమార్, పర్లపాడు గౌరీ శంకర్, చలపతిరావు మరియు పట్టణ అధ్యక్షుడు వంకధార నరేంద్రరావు, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు చెన్నమోహన్, రాగాల రమణయ్య, చిన్న, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఇసుక మీద అక్రమంగా డబ్బులు వసూలు చేసి పుల్లరి అనడం సరికాదు

- మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి



ప్రొద్దుటూరు, జనవరి 6 (శ్రీచక్ర) :

ఇసుక మీద డబ్బు వసూలు చేస్తే పుల్లరి ఎలా అవుతుందని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి ని ప్రొద్దుటూరు మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు ముని రెడ్డి ప్రశ్నించారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ ఛైర్మన్ ఛాంబర్ లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఇసుక పై ఒక గ్రామంలోని వారంతా కలిసి కమిటీ గా ఏర్పడి వసూలు చేసే డబ్బు పుల్లరి కాదని, పుల్లరి అంటే గ్రామంలో పంట పొలాలలో పంటను పూర్తిగా సేకరించిన తర్వాత గొర్రెల గ్రాసం కోసం యాదవులు చెల్లించే మొత్తాన్ని పుల్లరి అంటారని వివరించారు. ఇసుక వున్న నదీ పరివాహక ప్రాంతాల్లోని గ్రామాలన్నింటిలో ఇసుక కోసం, ఎర్రచందనం, టేకు లభ్యమయ్యే ప్రాంతాల్లో వాటి కోసం ఆ గ్రామాల్లో కమిటీ ఏర్పాటు చేసుకొని పుల్లరి వసూలు చేసి వాటిని వినియోగించుకుంటామని చెబితే ప్రభుత్వం ఊరుకోదన్నారు. ప్రొద్దుటూరు పరిధిలోనే ఇసుక లభ్యమయ్యే ప్రాంతాల్లో ఇలా పుల్లరి వసూలు చేస్తే మాజీ ఎమ్మెల్యే వరదనే స్వయంగా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసే వారని వివరించారు. గతం నుండే జమీందారు కుటుంబం తమదని చెప్పే ఆయన ఎంతమందికి సహాయం చేశారో తెలిపాలన్నారు. ఎమ్మెల్యే రాచమల్లు బ్రతకలేక ప్రొద్దుటూరుకు వలస వచ్చారని ఆయన చెప్పడం అవాస్తవమని, కేవలం విద్యాభ్యాసం కోసమే ఎమ్మెల్యే రాచమల్లు, ఆయన సోదరీ, సోదరుడు అమ్మమ్మ ఊరైన ప్రొద్దుటూరు కు తమ ఇంటికి వచ్చారని వివరించారు. తాము గతం నుండి ఆస్తి పాస్తులు వున్నవారిమని, తాము తమ ఆడపడుచులను పేదవారి ఇంటికి పంపగలమా అని ప్రశ్నించారు. ఇకనైనా ఎమ్మెల్యే గురించి కానీ, తమ గురించి కానీ మాట్లాడే ముందు నిజానిజాలు తెలుసుకోవాలని తెలిపారు.

# పెంచిన పెన్షన్‌తో అవ్వ తాతలలో ఆనందం



- ఎమ్మెల్యే రాచమల్లు
- ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆధునికరించిన సహకార భవనం ప్రారంభం
- బాలికల గురుకుల పాఠశాలకు రూ 10 లక్షల అందిస్తా : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు డిసెంబర్ 6(శ్రీచక్ర) :

ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పెంచిన వైయస్సార్ పెన్షన్ కానుక, వారికి ఆసరాగా నిలుస్తుందని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు.శనివారం వెల్లాల పుణ్యక్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పెంచిన మూడు వేల రూపాయల పెన్షన్ డబ్బులను ఎమ్మెల్యే రాచమల్లు మరియు ప్రజాపతినిధులు శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని పెద్ద ఉత్సవంలా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కంటే అత్యధికంగా పెన్షన్ మొత్తాన్ని జగనన్న అందిస్తున్నారని,రాబోయే రోజుల్లో పెన్షన్ మరింత పెంచమని జగనన్నకు తెలియజేస్తానని ఎమ్మెల్యే తెలుపుతూ, అందరి సహకారంతో మళ్లీ జగనన్న ముఖ్యమంత్రిని చేసుకోవాలని ప్రజలను కోరారు. అలాగే ఆయన మాట్లాడుతూ ఈ కాయక్రమానికి అందరినీ రమ్మని చెప్పడం పెన్షన్ కానుక ఇవ్వడంతో పాటు వారితో కలిసి సంపక్తి భోజనం చేసేందుకు అని తెలిపారు. అనంతరం వెల్లాల బాలికల గురుకుల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని టాయిలెట్లు, శానిటేషన్, పైపులైన్ల మరమ్మత్తులకు సొంత నిధులు 10 లక్షల రూపాయలు అందిస్తానని ఎమ్మెల్యే ప్రకటించారు. బాలికలకు ట్యాబులను పంపిణీ చేశారు. ముందుగా మండల కేంద్రమైన రాజుపాళెంలోని టంగుటూరు సహకార సంఘం భవనం ఆధునికరణ పనులకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్ మల్లెల ఝాన్సీ రాణి తో కలిసి శిలాఫలకం ఆవిష్కరించారు. సహకార సంఘం పరిధిలోని రైతులకు స్వల్ప కాలిక, దీర్ఘకాలిక రుణాలకు సంబంధించి కోటి రూపాయల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు జీరెడ్డి అంజని కుమారి, ఎంపిపి సాత్రి సలోమి, ఎంపీడీవో వెంకటరెడ్డి, ప్రిన్సిపల్ తులసమ్మ, కడప డిసిసి బ్యాంక్ సీఈవో రాజేంద్రకుమార్ ,మల్లెల రాజారాం రెడ్డి, బ్యాంకు సలహాదారు ఉమ్మడి సహదేవరెడ్డి, మేనేజర్ చెన్న కృష్ణారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ బాల నాగిరెడ్డి, సహకార సంఘం సీఈవో శ్రీనివాసులు, వైసీపీ మండల అధ్యక్షులు రాజారాం రెడ్డి, సచివాలయం కన్వీనర్ శేఖర్ రెడ్డి, బలరామిరెడ్డి, గౌతంరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రామకృష్ణారెడ్డి జ్ఞానానందం తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే తనను గురించి మాట్లాడితే వరద రాఘవరెడ్డి గురించి అనడం సరికాదు



ప్రొద్దుటూరు, జనవరి 6 (శ్రీచక్ర) :

ఇసుక పై అక్రమంగా డబ్బులు చేసే విషయంలో మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి గురించి ప్రస్తావిస్తే రాఘవరెడ్డి ని లాగడం మాజీ ఎమ్మెల్యే కు తగదని 4వ వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ ఛైర్మన్ ఛాంబర్ లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కామనూరులో ఇసుక పై అక్రమంగా డబ్బులు వసూలు చేసే విషయంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వరదరాజులరెడ్డి గురించి ప్రస్తావిస్తే ఆయన మాత్రం తన సోదరుడు రాఘవరెడ్డి ని దుర్భాషలాడారని చెప్పడం సమంజసం కాదన్నారు. రాఘవరెడ్డి, ఆయన కుమారుడు చాలా మంచి వారని తెలిపారు. ఎమ్మెల్యే రాచమల్లు పుల్లరి డబ్బు గురించి మాట్లాడలేదని, ఆ డబ్బు మీరు వాడుకలేదనేది వాస్తవమని, కానీ అసలు ఇసుక పై మీరు డబ్బులు వసూలు చేయడం సరికాదనే ఎమ్మెల్యే తెలిపారని, ప్రజా ప్రతినిధిగా ఎమ్మెల్యే ప్రజలకు ఇబ్బంది కలిగితేనే స్పందించారని వివరించారు. తాను మాజీ ఎమ్మెల్యే వద్ద వున్నానని, ప్రస్తుతం ఎమ్మెల్యే రాచమల్లు వద్ద వున్నారని, ఇరువురు తనకు బంధువులే అని, సత్సంబంధాలు వున్నాయని, రాచమల్లు కుటుంబం విద్య, ఆస్తి విషయంలో వరదరాజులరెడ్డి కన్నా పై స్థాయి వారని, ఎమ్మెల్యే పూర్వీకులు దేశ, విదేశాల్లో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారని, ఆ క్రమంలో కొంత, దానధర్మాలు చేసి కొంతమేర వారి ఆస్తి తగ్గిందని వివరించారు. గతంలో వరదరాజులరెడ్డి తనకు ఒక సమయంలో సహాయం చేశారని, అలాగే ఎమ్మెల్యే ఎందరికో సహాయం చేశారని తెలిపారు. తాము వైసీపీ హయాంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధి తెలిపి ప్రజలను ఓట్లడుగుతామని స్పష్టం చేశారు.

# పదిమందికి ఒక్క పూట అయినా కడుపునిండా అన్నం పెట్టాలనే అన్నదానం ఎంచుకున్నా



ప్రొద్దుటూరు, జనవరి 6 (శ్రీచక్ర) :

పదిమందికి ఒక్క పూట అయినా కడుపునిండా అన్నం పెట్టాలని ఉద్దేశంతోనే తాను ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామని రాష్ట్ర బీసీ నాయకులు ప్రొద్దుటూరు కృష్ణాలయ కమిటీ చైర్మన్ షూటింగ్ బాల్ కడప జిల్లా అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ తెలిపారు. శనివారం సందర్భంగా స్థానిక కొర్రపాడు రోడ్డు లోని పాత బస్టాండ్ వద్ద కేసరి, పులగం, పల్లీల చట్నీ, పచ్చిపులుసు, దాదాపు 800 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ప్రొద్దుటూరు పట్టణానికి చుట్టు ప్రక్కల గ్రామాల నుండి వివిధ పనుల నిమిత్తం ఎందరో ప్రజలు వస్తుంటారని, వారిలో ఏ ఒక్కరూ ఆకలితో వుండరాదని, అందులో పేదవారికి తన ద్వారా ఆకలి తీర్చాలని ప్రతి శనివారం, పౌర్ణమి రోజు అన్నదానం నిర్వహిస్తున్నానని వివరించారు. భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, నాయి బ్రాహ్మణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బలపనూరు శ్రీనివాసులు, సీతంపల్లి రమణ, బంగి శివ, ఈశ్వర్ రెడ్డి, ఏసు నాథ్ రెడ్డి, గంగాధర్ యాదవ్, సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు రామయ్య గౌడ్, రామకృష్ణ గౌడ్, సోమాపురం చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో అన్ని రోడ్లు అభివృద్ధికి 100 కోట్లు నిధులు





- రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

**భీమవరం, జనవరి 6 (శ్రీచక్ర) :**

రహదారుల అనుసంధానంతో నరసాపురం నియోజకవర్గం మరింత అభివృద్ధి చెంది రూపురేఖలు మారనున్నయని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మండలంలోని లక్ష్మణేశ్వరం నుండి దర్బరేవు, సారవ నుండి వేములదీవి కరీంశెట్టి వారి పాలెం వరకు రూ:3 కోట్లతో నిర్మించే బిటి రోడ్లకు లక్ష్మణేశ్వరం గొల్లల వంతెన వద్ద సారవ గ్రామంలోను శనివారం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని రోడ్లు కూడా ఈ సంవత్సరం రూ :100 కోట్లు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఇవి అన్ని టెండర్లు పూర్తి అయ్యి పనులు మొదలుపెట్టి వివిధ దశల్లో ఉన్నాయి అన్నారు. లక్ష్మణేశ్వరం నుండి పితాని మేరకు, రామన్నపాలెం, ఎల్.బి చర్ల, తూర్పుతాళ్ల రోడ్డు, సారవ, వేములదీవి రోడ్డు, దర్బరేవు, వేములదీవి, వెళ్లే నాలుగు రోడ్లుకు నిధులు మంజూరు చేసుకుని పనులు మొదలు పెట్టడం జరిగిందన్నారు.

**వివిధ దశల్లో పనులు..**

జరుగుచున్నయని ఆయన చెప్పారు. ఈ రోడ్లన్నీ సంక్రాంతి పండగ లోపు పూర్తి చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. సార్వనుండి లక్ష్మణేశ్వరం, నరసాపురం ప్రధాన రహదారి చర్చి వరకు ఉన్న రోడ్డు టెండర్లు పిలవడం జరిగిందన్నారు. ఈనెల 13వ తేదీ టెండర్లు ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. లక్ష్మణేశ్వరం 0.940 కిలోమీటర్ల నుండి పెదమైనవానిలంక వరకు సుమారు 10 కిలోమీటర్లు రూ: 20 కోట్లతో నిర్మించే సిమెంట్ రోడ్డు వేగంగా పనులు జరుగుతున్నాయని ఆయన అన్నారు. మొగల్తూరు మండలం కొత్తట,కోమటి తిప్ప, జిల్లేడుతిప్ప, జగన్నాథపురం, పాతపాడు, రూ 9 కోట్లతో రహదారి పనులు మొదలు పెట్టాడ%శీ% జరిగిందని, త్వరలో పూర్తి చేయనున్నట్లు ఆయన చెప్పారు. ముత్యాలపల్లి, పేరుపాలెం బీచ్ వరకు రూ :26 కోట్లు మెట్రేవు సి సీషోర్ రూ:9 కోట్లు తో రోడ్డు నిర్మిస్తామని ఆయన అన్నారు. నరసాపురం నియోజకవర్గంలో ఆర్ అండ్ బి రోడ్లు అన్ని ఒక ప్రణాళిక ప్రకారం పూర్తి చేస్తున్నామన్నారు. దీంతో నరసాపురం నియోజకవర్గం రూపు రేఖలు మారనున్నాయని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పేర్కొన్నారు. అనంతరం మండలంలోని ఎల్బీ చెర్ల గ్రామంలో రూ:50 లక్షలు 15 వ ఫైనాన్స్ నిధులతో నిర్మించే బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ నిర్మాణమునకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమని నాగరాజు, ఏఎంసి చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్ పి టి సి బొక్క రాధాకృష్ణ,ఎంపీపీ మైలా బత్తుల సోనీ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు అంద్రాజు చల్లారావు, గ్రామ సర్పంచులు కైలా లావణ్య సతీష్, తిరుమని వెంకటరాజు, గుబ్బల వేమున, ఎంపీటీసీలు లక్ష్మీ శ్రీనివాస్, పులపర్తి రామకృష్ణ, ఆర్ అండ్ బి డిఇ జి వి ఎస్ కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# భీమవరం పట్టణంలో 100 కోట్లతో అభివృద్ధి పనులు చేసాం







- పట్టణ ప్రజలకు రెండు కోట్ల 70 లక్షల లీటర్ల మంచినీటి సరఫరాకు చర్యలు తీసుకున్నాం
- రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

**భీమవరం, జనవరి 6 (శ్రీచక్ర) :**

పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పట్టణ అభివృద్ధికి గత నాలుగున్నరేళ్ళుగా 100 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. నియోజకవర్గంలో మూడు కోట్ల నిధులతో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలలో శనివారం గ్రంధి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని విలేకరులతో మాట్లాడారు. ముందుగా 26వ వార్డు సెంటాన్ స్కూల్ ఏరియా లో రూ 84 లక్షల నిధులతో నిర్మించే సిసి రోడ్డుకు ఆయన శంకుస్థాపన చేశారు.. అనంతరం అదే వార్డులో కోటి 62 లక్షల రూపాయల నిధులతో నిర్మించే రోడ్డుకు ఆయన శంకుస్థాపన చేశారు. తదనంతరం భీమవరం మండలం యనమదుర్రు గ్రామంలో 24 లక్షల రూపాయలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. అదే మాదిరిగా 29 లక్షల నిధులతో నిర్మించిన హరిజన పేట లోని సీసీ డ్రైన్ ను, రజకుల వీధిలో నిర్మించిన సిసి డ్రె న్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల కోరిక మేరకు, వారి సూచన మేరకు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు. యనమదుర్రు డ్రైన్ పై నిర్మించిన వంతెనలకు అప్రోచ్ రోడ్ల నిర్మాణం నిమిత్తం 36 కోట్ల నిధులను మంజూరు చేయించడం జరిగిందన్నారు. ప్రస్తుతం భీమవరం పట్టణానికి కోటి లీటర్ల మంచి నీరు సరఫరా అవుతుండగా దాని సామర్థ్యాన్ని పెంచడం జరిగిందని ఇకనుండి రెండు కోట్ల 70 లక్షల లీటర్ల మంచినీటిని పట్టణ ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా అమృత పథకం పేజ్ 2లో మరో 36 కోట్ల నిధులు మంజూరయ్యాయని, ఈ నిధులతో పట్టణంలో ఎక్కడెక్కడ ఓ హెచ్ ఆర్ లు నిర్మించాలి, పైప్లైన్లు ఏర్పాటు చేయాలి అనేదానిపై డిజైన్ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. భీమవరం జిల్లా కేంద్రం నేపథ్యంలో అందుకు తగ్గట్టుగానే పెద్ద ఎత్తున భీమవరం పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నామని ఆయన వెల్లడించారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి



**భీమవరం, జనవరి 6 (శ్రీచక్ర) :**

రానున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో ఇబ్బందులను అధిగమించేందుకు ప్రతికూల పరిస్థితులను, ప్రాంతాలను ముందుగా గుర్తించి నివేదిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం స్థానిక కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నందు రెవెన్యూ డివిజన్ అధికారులు, పోలీస్ అధికారులతో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సమావేశమై జిల్లాలో సమస్యాత్మక, అతి సమస్యాత్మక ప్రాంతాలు, పరిస్థితులు, తీసుకోవాల్సిన చర్యలపై క్షుణ్ణంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్లు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలను నిర్భయంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేందుకు రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. 2014, 2019 ఎన్నికలనాటి పరిస్థితులను బేరీజు వేసుకుని 2024లో జరగబోయే ఎన్నికలకు ప్రకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో వివిధ కులాలు మధ్య తగాదాలు, పొలిటికల్ పార్టీల మధ్య తగాదాలు, ప్రాంతాలను గుర్తించడంతో పాటు, రౌడీషీట్ కేసులు తదితర పోలీస్ రికార్డులలో ఉన్న కేసులను బైండోవర్ చేయాలని ఆమె అన్నారు. సమస్యాత్మక అతి సమస్య ఆత్మక ప్రాంతాలను గుర్తించి యాక్షన్ ప్లాన్ ను రూపొందించాలని ఆమె ఆదేశించారు. సార్వత్రిక ఎన్నికల మార్గదర్శకాలు అనుసరించి బైండోవర్ డాక్యుమెంట్స్ ను పకడ్బందీగా సిద్ధం చేసి పొందుపరచాలన్నారు. నగదు, మాదకద్రవ్యాలు, మద్యం, బహుమతులు పంపిణీ చేసి ఓటర్లను ప్రలోభ పెట్టి కార్యక్రమాలు జరగకుండా చూడాలన్నారు. జిల్లాలోని చెక్ పోస్ట్ లలో ఉన్న సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. అవసరమైన చోట్ల మరికొన్ని చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయాలన్నారు. ఎలక్షన్ సమయంలో మద్యం పంపిణీ జరగకుండా అరికట్టేందుకు ఎక్సైజ్ శాఖ వారు ప్రత్యేక కార్యచరణను రూపొందించాలని ఆమె అన్నారు. ఆర్డీవోలు, డిఎస్పీలు ఇంటిలిజెన్స్ ఇస్తున్న రిపోర్టుల ఆధారంగా అనుమానిత ప్రాంతాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు. ఎలక్షన్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన ప్రజలు భయాందోళన చెంది పోలింగ్ కేంద్రాలకు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి నిరాకరించే అవకాశం కూడా ఉందని, ఓటర్ల పర్సంటేజ్ తగ్గిపోయే అవకాశం ఉందని, అందుకే పోలీస్ బందోబస్తు పెంచి పక్కా ప్రణాళికతో ఫ్రీ అండ్ ఫెయిర్ ఎలక్షన్స్ నిర్వహించేందుకు కార్యచరణను రూపొందించాలని జిల్లా కలెక్టర్ రెవెన్యూ, పోలీస్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, జిల్లా అదనపు ఎస్పీ వి.భీమారావు, సెబ్ ఎఎస్పీ ఏటివి రవికుమార్, జిల్లా రెవిన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, భీమవరం, తాడేపల్లిగూడెం, నరసాపురం డివిజన్లు ఆర్డీవోలు కె. శ్రీనివాసులు రాజు, కె చెన్నయ్య, యం. అచ్యుత అంబరీష్, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ యల్.రంగారెడ్డి, భీమవరం, తాడేపల్లిగూడెం, నరసాపురం డిఎస్పీలు బి శ్రీనాథ్, సి.శరత్ రాజ్ కుమార్, సెబ్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్. భార్గవ్, ఎలక్షన్ తహాశీల్దారు వై దుర్గా కిషోర్, ఎలక్షన్ డిప్యూటీ తహాశీల్దార్ యం. సన్యాసి రావు, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ప్రజాపాలన దరఖాస్తులు

**హైదరాబాద్,జనవరి6(శ్రీచక్ర) :**

తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం ముగిసింది. అభయహస్తం కింద ఇప్పటివరకు సుమారుగా కోటి 9 లక్షల దరఖాస్తులు వచ్చాయి. వీటిలో గృహలక్ష్మీ, పింఛన్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎక్కువగా దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తులకు సంబంధించిన డేటా ఎంట్రీ జనవరి 8వ తేదీ నుంచి 17వ తేదీ వరకు జరగనుంది. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రూ.500కే సిలిండర్, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ.10లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా, రూ.5లక్షల యువ వికాసం, మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.2,500 సాయం, రూ.4వేల పింఛన్లు, రేషన్ కార్డులు, రైతు భరోసాలాంటి హామీలను ఇచ్చింది. అధికారంలోకి రావడంతో ఇప్పటికే ఆరోగ్యశ్రీ, ఉచిత ప్రయాణం ప్రారంభించగా.. మిగిలిన గ్యారెంటీల అమలుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశంతో ఈ నెల 28వ తేదీ నుంచి ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభమైంది.

# ఘనంగా శక్తీశ్వర స్వామి వారి రాజగోపుర శిఖర ప్రతిష్ట

- ప్రత్యేక పూజలు జరిపిన రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ దంపతులు





**భీమవరం, జనవరి 6 (శ్రీచక్ర) :**

దక్షిణ కాశీగా పిలవబడే భీమవరం మండలం యనమదుర్రు గ్రామంలో వెలిసిన శ్రీ పార్వతీ సమేత శక్తీశ్వర స్వామివారి రాజగోపుర శిఖర ప్రతిష్ట శనివారం అత్యంత వైభవంగా జరిగింది. వందలాది మంది భక్తులు ఈ పుణ్య కార్యక్రమానికి హాజరై హర హర హర హర మహాదేవ శంభో శంకర అంటూ శివనామ స్మరణ జరిపారు. రాజగోపుర శిఖర ప్రతిష్టతో పాటుగా మహా కుంభాభిషేకాన్ని కూడా జరిపారు. ఈ సందర్భంగా స్వామివారికి అమ్మవారికి ప్రత్యేక హోమాలను నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఇటువంటి మహా పుణ్య కార్యక్రమములో తాము కూడా భాగస్వాములు కావడం తమ పూర్వజన్మ సుకృతం అని గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ఈ ప్రత్యేక పూజల్లో వారి తనయుడు గ్రంధి రవితేజ కూడా పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడిచే ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా రెండు పూటల మస్టర్ విధానాన్ని రద్దు చేయాలి




**భీమవరం, జనవరి 6 (శ్రీచక్ర) :**

ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడిచే ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా రెండు పూటల మస్టర్ విధానాన్ని రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కం శెట్టి సత్యనారాయణ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జుత్తు గ నరసింహమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసార వీరవాసరం మండలం పెర్కు పాలెం ఉపాధి హామీ కూలీల పని ప్రాంతంలో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా సత్యనారాయణ నరసింహమూర్తి మాట్లాడుతూ మోడీ రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీకి బడ్జెట్లో నిధులు కోత పెట్టారన్నారు కరోనాకాలంలో కూలీల ఆకలి చావులేకుండా నాడు ఉపాధి హామీ పనులు కాపాడాయన్నారు అంత ప్రాధాన్యత కలిగిన చట్టానికి నిధులు తగ్గించడం సిగ్గుచేటు అన్నారు ఈ సందర్భంగా మండల అధ్యక్ష కార్యదర్శులు పోతుల మృత్యుంజయ బొబ్బనపల్లి సూర్యచంద్రరావు జిల్లా మహిళా కన్వీనర్ జె వెంకటలక్ష్మి మాట్లాడుతూ తొలగించిన వేసవి సమ్మర్ అలవెన్స్ పునర్ధించాలని వేతనాలు పోస్ట్ ఆఫీస్ ద్వారా ఇచ్చి పే స్లిప్పులు ఇవ్వాలని కోరారు కనీస వేతనం 600 పని దినాలు 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎం త్రిమూర్తులు పోతుమేని సత్యవతి మహేశ్వరి పీతల కొండలమ్మ పీతల దుర్గ పి నరసమ్మ పి రాంబాబు పేరం దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# తూర్పుమన్యం కాంగ్రెస్‌లో ఫుల్ జోష్

- తూర్పుమన్యంలో 9 మండలాలకు కాంగ్రెస్ అధ్యక్షులు నియామకం
- నూతన ఉత్సాహంలో కాంగ్రెస్ శ్రేణులు

**చింతూరు, జనవరి6 (శ్రీచక్ర) :**



తూర్పుమన్యం కాంగ్రెస్ పార్టీ లో ఫుల్ జోష్ కనపడుతుంది. దివంగత కాంగ్రెస్ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కాంగ్రెస్ శ్రేణులలో నూతన ఉత్సాహము ఉరకలేస్తుంది. పూర్వ వైభవాన్ని చాటుకునేందుకు కాంగ్రెస్ నాయకులు ఉవ్విళ్ళు ఊరుతున్నారు.ఇందులో భాగంగా పీసీసీ అధ్యక్షుడు గిడుగు.రుద్రరాజు,డిసిసి అధ్యక్షుడు వంతల సుబ్బారావు లు తూర్పుమన్యంలో 11 మండలాలకు గాను 9 మండలాలకు నూతన కాంగ్రెస్ అధ్యక్షులను నియమించారని పీసీసీ డెలికేట్ ఎండి.హబీబ్ తెలిపారు.చింతూరు కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి 9 మండలాల కాంగ్రెస్ అధ్యక్షుల పేర్లను హబీబ్ ప్రకటించడం జరిగింది.ఎటపాక మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా నక్క.వెంకన్న,కూనవరంకు శ్రీమంతుల వెంకటరమణ,వర రామచంద్రాపురంకు అంజిమేని లీలా కృష్ణ నాగేంద్ర ప్రసాద్,చింతూరుకు ఎండి.హబీబ్,మారేడుమిల్లి కు పుడికోడ.హరికృష్ణ,రంపచోడవరం కు నక్క.బాల శివ రామకృష్ణ, అడ్డతీగల కు దెంగేటి. సత్తిబాబు,రాజవొమ్మంగి కు షేక్.మహబూబ్ అలీ,గంగవరం కు నరవ.దుర్గాప్రసాద్ లను అధ్యక్షులుగా నియమించడం జరిగిందని పిసిసి డెలికేట్ ఎండి.హబీబ్ తెలిపారు. దేవీపట్నం,వై రామవరం మండలాలకు ఇంకా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను నియమించడం జరగలేదని తెలిపారు.మండల అధ్యక్షులుగా ఎన్నికైన వారు గ్రామాల్లో పర్యటించి ప్రజలకు చేరువై కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలని ఎండి.హబీబ్ పిలుపునిచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు అహ్మద్ అలీ, జవహర్,రవి,నరేష్ పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్యాభివృద్ధి జరుగుతుంది

- రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు





**భీమవరం, జనవరి 6 (శ్రీచక్ర) :**

మన ఆరోగ్యం మనం కాపాడు కోవడానికి వ్యాయామం క్రీడలు దోహదపడతాయని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శనివారం మండలంలోని ఎల్ బి చర్ల గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్లో సచివాలయాల పరిధిలో జరిగిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ముగింపు సభకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నరు. సచివాలయాల పరిధిలో గెలుపొంది ఎంపికై మండల స్థాయిలో పాల్గొనే క్రీడాకారులకు క్రీడా సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో ప్రతిభను వెలికి తీయడం కు లక్ష్యంగా సీఎం జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమము ఏర్పాటు చేశారు అన్నారు. సచివాలయాల పరిధిలో జరిగిన ఆడుదాం ఆంధ్ర క్రీడలు గెలుపొందిన వారికి ఈనెల 10వ తేదీ నుండి 23వ తేదీ వరకు మండల స్థాయిలో క్రీడలు నిర్వహిస్తామన్నారు. ఈ క్రీడలను నరసాపురం మండలం సీతారాంపురం స్వర్ణాంధ్ర కాలేజీ, ఎల్బీచర్ల జిల్లా పరిషత్ హై స్కూల్, క్రీడామైదానంలో జరుగుతాయి అన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన వారు నియోజకవర్గం స్థాయి, తరువాత జిల్లా స్థాయి, ఫైనల్ గా రాష్ట్రస్థాయిలో పాల్గొనడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇంత పెద్ద ఎత్తున ఇలాంటి కార్యక్రమాలు ఏ ప్రభుత్వము నిర్వహించలేదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి యువతలో ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా ఆడుదా ఆంధ్ర ను ఏర్పాటు చేశారు అన్నారు. ఈ కార్యక్రమమునకు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున స్పందన వచ్చిందని అన్నారు. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రీడాకారులను ప్రోత్సహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ వ్యాయామం క్రీడలు అలవాటు చేసుకుని మన ఆరోగ్యమును మనం కాపాడుకోవాలని ఆయన అన్నారు. సుమారు 45 రోజులు ఈ కార్యక్రమంను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించటం జరుగుతుందన్నారు. దీనికి పెద్ద ఎత్తున స్పందన వచ్చి అందరూ పాల్గొనటం జరుగుతుందని ఆయన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమము మండలం, నియోజకవర్గం, జిల్లా,రాష్ట్రస్థాయిలో జరిగి ముగుస్తాయని ఆయన అన్నారు. సచివాలయాల పరిధిలో ఎంపికైన క్రీడాకారులు మండలం నియోజకవర్గ జిల్లా రాష్ట్రస్థాయిలో ఎంపికై మన నియోజకవర్గానికి మంచి పేరు తేవాలని ఆయన కోరారు. అనంతరం సచివాలయ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు మండల స్థాయిలో ఆడుటకు క్రీడా సామగ్రిని అందజేశారు. ఈక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమని నాగరాజు ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, బొక్క రాధాకృష్ణ బొక్క రాధాకృష్ణ, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు చల్లారావు, దొంగ మురళి, సర్పంచులు ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు పీఈటీలు సచివాలయం సిబ్బంది క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతో పోకా నాయుడు

**కనిగిరి, జనవరి 6(శ్రీచక్ర) :**



ప్రకాశం జిల్లా కనిగిరి నియో జకవర్గం కనిగిరి పట్టణంలో ని కనిగిరి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం రాత్రి మాజీ ముఖ్యమంత్రి వర్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ను ప్రకాశం జిల్లా టీఎన్ఎస్ వి మాజీ కార్యదర్శి పోకనాయుడు కలిసి తమ గ్రామంలో జరుగుతున్న రాజకీయ పరిస్థితులను వివరించారు. శుక్రవారం ఎన్నికల శంఖారావం పూరించేందుకు కనిగిరికి విచ్చేసిన చంద్రబాబు నాయుడు శుక్రవారం రాత్రి కార్యకర్తలలో జోష్ వచ్చే విధంగా అందరిని పలకరిస్తూ, పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఆ క్రమంలో పోకా నాయుడు చంద్రబాబు నాయుడుతో భేటీ అయి సమగ్ర విశ్లేషణ వివరించారు.

# అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగించటం అవివేకం



**కనిగిరి, జనవరి 6(శ్రీచక్ర) :**

అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం 26 రోజులుగా వివిధ రూపాల్లో సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై జగన్ సర్కార్ ఎస్మా ప్రయోగించడం అవివేకమని ఇందుకు సంబంధించి జీవో నెంబర్ 2 జారీ చేయటం సమంజసం కాదని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్ శనివారం ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడి కార్యకర్తల గత నెల వేతనం రూ .8050 జమచేసిన ప్రభుత్వం సుమారు రూ .3000 కోత విధించి మిగతా సొమ్మును వారి ఖాతాలో జమ చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో అంగన్వాడీ కార్యకర్తలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని వారికి రావలసిన జీతాల పెంపు గ్రాడ్యుటీపై ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న నిరసనలు కట్టడి చేయటానికి వైసిపి ప్రభుత్వం ఎస్మా ను ప్రయోగించడం న్యాయసమతం కాదన్నారు. కావున వైసిపి ప్రభుత్వం తక్షణమే అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

# నాగిడి సాంబమూర్తి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలి

- సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ
- లోసరి బ్రిడ్జి కి నాగిడి సాంబమూర్తి పేరు పెట్టాలి.
- భూపోరాటాల ద్వారానే పేదల బతుకుల్లో కమ్యూనిస్టు పార్టీ వెలుగునింపింది
- రాజకీయ వ్యవస్థ లేకుండా దేశాభివృద్ధిని సాదించలేము
- వామపక్ష, లౌకిక కూటమి బలపడాలి











**భీమవరం, జనవరి 6 (శ్రీచక్ర) :**

భూ పోరాట యోధుడు కామ్రేడ్ నాగిడి సాంబమూర్తి పోరాటపటిమ స్పూర్తితో వ్యవస్థలను భ్రష్టుపట్టిస్తున్న శక్తులపై పోరాడాలని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ పిలుపునిచ్చారు. తీరప్రాంత భూపోరాట యోధుడు నాగిడి సాంబమూర్తి కాంస్య విగ్రహావిష్కరణ శనివారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మండలం నాడిడిపాలెంలో జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అధ్యక్షతన జరిగిన సభలో నారాయణ మాట్లాడుతూ తాను విద్యార్థి ఉద్యమాల్లో ఉన్న రోజుల్లో భూపోరాట యోధునిగా నాగిడి సాంబమూర్తి పరిచయమని ఆయన పోరాట స్పూర్తి తమకు మార్గదర్శకమని, విగ్రహావిష్కరణ తన చేతుల మీదుగా జరుగడం ఆనందంగా ఉందన్నారు. భూమి కోసం భుక్తి కోసం తాడిత పీడిత ప్రజల అభ్యున్నతి కోసం జీవితాన్ని త్యాగం చేసిన సాంబమూర్తి వంటి ఆదర్శ నాయకుల కృషి ఫలితంగా నేడు ఈ తీర ప్రాంతంలో పేదల స్థితిగతుల్లో మార్పురావడం చాలా సంతోషంగా ఉందన్నారు. భూ పోరాటాలు ఎందుకు చేస్తున్నారని నాటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి ఎద్దేవా చేసేవారని భూపోరాటాల ద్వారానే పేదల బతుకుల్లో కమ్యూనిస్టు పార్టీ వెలుగునింపిందని, భూ సంస్కరణల చట్టాలను తెచ్చామని నారాయణ గుర్తు చేశారు. నేటి ఆవిష్కరణ కార్యక్రమంలో అన్ని పార్టీలు వారు పాల్గనడం ఆనందంగా ఉందని భిన్నత్వంలో ఏకత్వం దిశగా మనం అడుగులు ముందుకు వెళ్ళి వేయాలని నారాయణ పేర్కొన్నారు. నేడు రాజ్యాంగానికి ప్రమాదం పొంచి ఉందని మనమందరం రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని నారాయణ సూచించారు. రాజకీయ వ్యవస్థ లేకుండా దేశాభివృద్ధిని సాదించలేమని రాజ్యాంగానికి ఏర్పడు తున్న సవాళ్లను మనం సంఘటితంగా ఎదుర్కనాలన్నారు. రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టించే శక్తులు బలపడకుండా వామపక్ష, లౌకిక కూటమి బలపడాలని నారాయణ పేర్కన్నారు. పార్లమెంట్ లో పొగ బాంబు దాడులు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నాయని, దుండగులకు పాసులచ్చింది అధికార పార్టీ వారేనని అదే మనం పాసులిచ్చుంటే దేశద్రోహులుగా ముద్ర వేసేవారని నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా స్వామ్యాన్ని, లౌకిక వాదాన్ని కాపాడతానని ప్రమాణం చేసిన మోడీ నేడు లౌకిక వ్యవస్థకు తూట్లు పొడిచి అయోధ్యలో పూజలకు వెళ్లడం దౌర్భగ్యమని నారాయణ నిప్పులు చెరిగారు. రాజ్యాంగాన్ని కూకటివేళ్లతో పెకిలిస్తున్న మతతత్వ శక్తుల కోసమ స్వాతంత్ర్య సంగ్రామం జరిగిందని నారాయణ ప్రశ్నించారు. 2024లో చాలా ప్రమాదక పరిస్థితులున్నాయని వాటిని ఓటు ద్వారానే ఎదుర్కనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శాసన మండలి ఛైర్మన్ కొయ్యో మోషేన్ రాజు మాట్లాడుతూ నాగిడి సాంబమూర్తి విగ్రహావిష్కరణలో పాల్గనడం చాలా సంతోషంగా ఉందని ఆయన తుది శ్వాస వరకు కమ్యూనిస్టు గానే జీవించారని, కాళీపట్నం జమీందారి భూముల పంపిణీలోను, సిఏడి భూముల పంపిణీలోను, డీ ఫారెస్ట్ భూపోరాటాల్లో ఆరితేరిన కమ్యూనిస్టు యోధుడని కొనియా డారు. ఆయన తన భార్యతో కలిసి ఎన్నో ఉద్యమాలు నిర్వహించేవారని సమస్యలపై అధికారులను కలిసి వారిని మెప్పించి,ఒప్పించి, నిలదీసి పనులు జరిగేలా చేసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని ఎటువంటి ప్రయాణ వసతులు లేని రోజుల్లో కాలినడకన, పడవ ప్రయాణం ఇలా ఎన్నో ప్రయాసాలకోర్చి భీమవరం వచ్చి పేదల వాణి వినిపించేవారని మోషేన్ రాజు గుర్తుచేశారు. పేద వాడి గొంతు కమ్యూనిస్టుదని తన రాజకీయ ఆరంగేట్రంలో నాటి కమ్యూనిస్టు మిత్రులే నన్ను కౌన్సలర్ గా గెలిపించారని, పేదల ఆలోచనలు నెరవేరాలంటే కమ్యూనిస్టు ఉండాలని కమ్యూనిస్టులను బతికించుకోవాల్సిన బాద్యత ప్రజలపై ఉందని దేశామోషేన్ రాజు అన్నారు. ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ మాట్లాడుతూ సాంబమూర్తి ఒక యోధుడని, తమకు ఆత్మ బంధువని తమ తండ్రి వంకా సత్యం జరిపిన అన్ని ఉద్యమాల్లో సాంబమూర్తి పాల్గన్నారని, ప్రజల కోసం తన జీవితాన్ని ధారపోసిన త్యాగజీవని ఆయన విగ్రహావిష్కరణ లో పాల్గనడం ఆనందంగా ఉందన్నారు. సాధు జీవితం గడిపిన సాంబమూర్తి ప్రజా పోరాటం గొప్పదని నమ్మి కమ్యూనిస్టు గా మారి ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని రవీంద్ర అన్నారు. భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆయన పోరాట పటిమ స్పూర్తిదాయకమని, చాలా కాలం ఆయనతో కలిసి పని చేసిన విషయాలను గుర్తు చేసుకున్నారు. గౌరవం అనేది ఆయన వద్ద నుండే నేర్చుకున్నానని ఆయనది గొప్ప వ్యక్తిత్వమని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందడంలో సాంబమూర్తి పాత్ర ఎంతో ఉందన్నారు. సిఏడి, జమీందారీ భూ పంపకాల్లో నిజమయిన సాగుదారులకు ఇప్పించడంలో ఆయన ఎంతో కృషి చేసి సాదించారని ఎమ్మెల్యే అన్నారు. నేను అభిమానించే కమ్యూనిస్టుల్లో సాంబమూర్తి ఒకరని సిపిఐ అగ్రనాయకులు నారాయణతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని, లోసరి బ్రిడ్జి కి నాగిడి సాంబమూర్తి పేరు పెట్టమని నారాయణ సూచించడం ఆనందంగా ఉందని మాకు ఇప్పటి వరకు ఈ ఆలోచన రాలేదని ముఖ్యమంత్రి ద్వారా కేంద్రానికి ప్రతిపాదనలు పంపిస్తామని సభాముఖంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం మనుగడ సాదించాలంటే గొప్ప రాజకీయ వ్యవస్థ ఉండాలని సంకు అప్పారావు, వంకా సత్యం, కపర్ధి, నాగిడి సాంబమూర్తి వంటి పోరాట యోధులు తమ రక్తాన్ని చిందించారని ఎర్ర జెండాను మనకిచ్చారని వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. కొన్ని శక్తులు విలువలు, సంప్రదాయాలకు పాతరేస్తున్నాయని, రాజ్యాంగాన్ని పాతిపెట్టి పాలిస్తున్నాయని, ప్రజాస్వామ్య విలువల్ని బతికించుకోవాల్సిన బాద్యత మనందరిపై ఉందన్నారు. వామపక్షాలు లేకపోతె దేశం ఏమయిపోతుందోనని మేధోమధనం జరుగుతుందని ఆ దిశగా మనం ముందుకు సాగాలని, సాంబమూర్తి స్పూర్తితో ప్రజాస్వామ్య పరిరక్షణకు నడుం బిగించాలని ఆయన ఆశయ సాధనకు ముందుకు సాగాలని ఆమె కోరారు. తొలుత ప్రజానాట్యమండలి కళాకారులు మీసారపు లాల్, తిరుమాని కామేశ్వరరావు, తిరుమాని చంటి రాజు, సుందర్రావు, ఛాన్ భాషా, ఎం.సీతారాంప్రసాద్ ఆలపించిన విప్లవ గేయాలు సభికులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డేగా ప్రభాకర్, సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య, సిపిఐ నాయకులు నెక్కంటి సుబ్బారావు, దారిదీపం సంపాదకులు డీవిఎస్ వర్మ, ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి లంక కృష్ణమూర్తి, ప్రజానాట్యమండలి రాష్ట్ర అద్యక్షుడు చంద్రానాయక్, సిపిఎం నాయకులు జేవిన్వీ గోపాలన్, అగ్నివన్నె క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బందన పూర్ణచంద్రరావు, సిపిఐ నాయకులు ఎం.సీతారాంప్రసాద్, చెల్లబోయిన రంగారావు, సర్పంచ్ నాగిడి దుర్గాభవాని నారాయణస్వామి, ఎంపిటిసి నాగిడి మహాలక్ష్మి పాల్గొన్నారు

# మేకపాటి రాజగోపాల్ రెడ్డి సొంత నిధులతో చకచకా సాగుతున్న కావలి కాలువ పూడిక తీత పనులు

**జలదంకి, జనవరి 6 (శ్రీచక్ర) :**



జలదంకి మండలం రైతాంగంకి ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందించడమే లక్ష్యం గా సొంత నిధులు వెచ్చించి కాలువ పూడిక తీత పనులు ముమ్మరం చేసిన వైసిపి సమన్వయకర్త మేకపాటి ఉదయగిరి నియోజకవర్గం సమన్వయ కర్త మేకపాటి రాజ గోపాల్ రెడ్డి కృషి పట్టుదలతో అధికారులు స్థానిక నాయకులు జలదంకి మండలం కి సాగునీరు అందించే క్రమంలో కావలి కాలువ సరిగా లేదని, మండల రైతాంగానికి నీరు అందించేందుకు హనుమకొండ పాలెం మేజర్ నుండి వెంకటేశ్వరపురం మేజర్ వరకు పూడిక తీత తీయాలని పలువురు రైతన్నలు మేకపాటి రాజగోపాల్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. జలదంకి మండల రైతాంగం శ్రేయస్సు పరమావధిగా భావించే మేకపాటి రాజ గోపాల్ రెడ్డి అరక్షణం కూడా ఆలోచించకుండా తన సొంత నిధులతో పూడిక తీత పనులకు పచ్చ జెండా ఊపారు. శనివారం 200 మిషన్ ను పంపి జలదంకి మండలం పార్టీ అధ్యక్షులు పాలవెల్లి మాలకొండ రెడ్డి ఆద్వర్యం లో పూడిక తీత పనులను ప్రారంభించారు.. తమ కోసం ఇంతలా పరితపిస్తున్న ప్రియతమ మేకపాటి రాజ గోపాల్ రెడ్డికి జలదంకి మండలం రైతాంగం తోడుగా నిలుస్తామని తెలుపుతున్నారు.. ఈ కార్యక్రమం లో జలదంకి సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్ర రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి ఇస్కా మధన్ మోహన్ రెడ్డి, మండల బూత్ కమీటీ అధ్యక్షులు సురె శేషారెడ్డి, చినక్రాక సర్పంచ్ పులి భాస్కర్, వేములపాడు సర్పంచ్ బీ వి కృష్ణారెడ్డి ,సురె మల్లికార్జున రెడ్డి,వెంగళరెడ్డి ,కావలి కాలువ ఎఈ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మలపాలెంలో నీళ్ల ట్యాంక్‌కు భూమిపూజ

**జలదంకి, జనవరి 6 (శ్రీచక్ర) :**

40లక్షల నిధులతో జమ్మలపాలెంలో నూతనంగా నీళ్ల ట్యాంక్ నిర్మించేందుకు శనివారం భూమి పూజ జరిగింది. సర్పంచ్ బుర్రి శ్రీవేణి, సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డిల చేతుల మీదగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రవీంద్రారెడ్డి మాట్లాడుతూ 30 సంవత్సరాల క్రితం నిర్మించిన పాత ట్యాంక్ శిథిలావస్థకు చేరి ఎక్కడ పడిపోతుందో అనే భయంతో ఉండేవారమన్నారు. ముఖ్యమంత్రి జగనన్న పాలనలో 40 లక్షల నిధులు మంజూరయ్యాయని, సర్పంచ్ తో పాటు అధికారులు, ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కృషితోనే నిధులు మంజూరయ్యాయని గుర్తు చేశారు. ట్యాంక్, నూతనంగా పైప్ లైన్ నిర్మించి జమ్మలపాలెం ప్రజల దాహార్తి తీర్చేందుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. సర్పంచ్ బుర్రి శ్రీవేణి మాట్లాడుతూ త్వరలో ఈ ట్యాంక్ పూర్తయి, జమ్మలపాలెం గ్రామం ప్రజలకు తాగునీరు సరఫరా చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన అధికారులు ప్రజాప్రతినిధులకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు.



నెల్లూరు/తిరుపతి
శ్రీచక్ర
ఆదివారం 7 జనవరి 2024
Sunday 7 January 2024
email: sreechakratelugu@gmail.com


# ఆధునీకరణతో అభివృద్ధి

- పర్యటకాభివృద్ధితో పాటు మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు
- ఏడీఎఫ్ ద్వారా ఎమ్మెల్యే మేకపాటికృషి
- ఆత్మకూరు, ఏఎస్ పేటలో పర్యటించిన నిపుణుల బృందం.

**ఆత్మకూరు, ఏఎస్ పేట, జనవరి 6 (శ్రీచక్ర) :**

ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి నియోజకవర్గంలోని పలు ప్రాంతాలను, పర్యాటక స్థలాలను ఆధునిక సాంకేతికత సహకారంతో అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేసుకోవచ్చుననే పనులకు నడుం బిగించారు. నియోజకవర్గంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన ఏఎస్ పేట దర్గాను, అన్ని హంగులతో నిర్మాణం పూర్తి చేసుకుని ప్రజలకు సేవలు అందిస్తున్న ఎంజీఆర్ మున్సిపల్ బస్టాండ్, సమీప ప్రాంతాలు, పట్టణంలోని పలు ప్రధాన రహదారులు వంటి మౌళిక వసతుల కల్పన ద్వారా ఆధునీకరణ పనులు చేసి భావితరాలకు అభివృద్ధిని అందించాలనే సంకల్పంతో ఏడీఎఫ్ సౌజన్యంతో గత సెప్టెంబర్ లో తిరుపతిలోని ఐఐటీ కళాశాలలో నిపుణుల బృందంతో చర్చించిన విషయం విధితమే. ఉత్తరప్రదేశ్, బెంగళూరు లాంటి ప్రధాన నగరాలలో రోడ్లు సర్కిల్ ప్రాంతాలు అభివృద్ధిలో ఎంతో అనుభవం కలిగిన జనా అర్బన్ స్పేస్ ప్రతినిధుల బృందం ఈ చర్చలో పాల్గొని ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి చేయదలుచుకున్న కార్యాచరణను తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మేకపాటి కార్యాచరణకు మౌళిక సదుపాయాల కల్పన, అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేసేందుకు ఆత్మకూరు, ఏఎస్ పేటలలో జనా అర్బన్ స్పేస్ నుంచి డైరెక్టర్ నిత్య, ఆర్కెటిక్ ప్రవళ్లికలు వైఎస్సార్సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి పర్యటించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భవిష్యత్తులో నగరాలకు ధీటుగా పట్టణం నిలిచేలా ప్రణాళికలు సిద్ధం చేసేందుకు క్షుణ్ణంగా పరిశీలించారు. రాష్ట్రంలోనే ప్రైవేట్ భాగస్వామ్యంతో నిర్మాణం పూర్తి చేసుకుని ప్రజలకు సేవలందిస్తున్న బస్టాండ్‌గా తెలుసుకున్న నిపుణుల బృందం సభ్యులు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నిర్మాణం సాగించిన ఈ బస్టాండ్ పరిసర ప్రాంతాలను కొద్దిపాటి నిధులతో అభివృద్ధి చేసుకుంటే వ్యాపారాభివృద్ధికి, ప్రజలకు మరింత సౌకర్యవంతంగా మారుతుందన్నారు. రోడ్లు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాల ద్వారా అభివృద్ధి చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. పట్టణంలోకి వచ్చే బైపాస్ రోడ్డును హనుమాన్ జంక్షన్ నుండి మెయిన్ బజార్ వరకు రోడ్డును, పట్టణ వ్యాపారుల కేంద్రంగా ఉన్న వైశ్యబజార్ ప్రాంతాలను పరిశీలించి ఇరువైపులా చేపట్టాల్సిన మౌళిక సదుపాయాల గురించి నాయకులతో మాట్లాడారు. అభివృద్ధి పనులు చేపటితే ఈ రోడ్డు ద్వారా పట్టణంలోకి వచ్చే మారో మార్గం ఏర్పడి సౌకర్యాలు మరింత మెరుగవుతాయని, అంతేకాక సమీప పెద్ద నగరాల నుండి రవాణా సౌకర్యాలు బైపాస్ రోడ్డు మీదుగా పట్టణంలోకి వచ్చే వెళ్లే వీలవుతుందని, దీంతో పట్టణంలో వ్యాపారాభివృద్ధి కూడా జరుగుతుందని వివరించారు. అనంతరం ఆత్మకూరు చెరువును పరిశీలించిన బృందం సభ్యులకు గతంలో ఉన్న ప్రతిపాదనలు పట్టణ నాయకులు వారికి వివరించారు. చెరువును పరిశీలించిన నిపుణుల బృందం సభ్యులు హైదరాబాద్ ట్యాంక్ బండ్ మాదిరిగా బోటింగ్, వాకింగ్ ట్రాక్ తో పాటు పార్కుల నిర్మాణాలు చేపట్టవచ్చునని, చెరువు అభివృద్ధి గురించి ప్రణాళికలు సిద్ధం చేస్తామని, దీని ద్వారా పట్టణ ప్రజలకు ఆనందం, ఆహ్లాదంతో పాటు వ్యాపారాభివృద్ధి కూడా జరుగుతుందన్నారు. అనంతరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏఎస్ పేట దర్గాలోని శ్రీ హజరత్ ఖాజానాయబ్ రసూల్ దర్గాను దర్శించుకున్నారు. దర్గా పరిసర ప్రాంతాలను పరిశీలించి ఇంత తక్కువ విస్తీర్ణంలో చాలా ఎక్కువ మంది భక్తులు ఉండడంతో పర్యాటక అభివృద్ధికి అవసరమైన ఆధునిక హంగులు ఏర్పాటుతో పాటు అభివృద్ధి పనులు చేస్తే భక్తులు సంఖ్య పెరిగినా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చేయవచ్చునని నిపుణుల బృందం సభ్యులు పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఆత్మకూరు మున్సిపాలిటి, ఏఎస్ పేట ప్రాంతాల్లో తాము తెలుసుకున్న విషయాలను నెల్లూరు మేకపాటి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి నిపుణుల బృందం సభ్యులు ప్రెజెంటేషన్ ద్వారా పర్యాటక, వ్యాపారాభివృద్ధి కోసం అవసరమైన మౌళిక సదుపాయల కల్పనపై ప్రణాళికలను సిద్ధం చేసి అందిస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఏఎస్ పేట దర్గా, ఆత్మకూరు మున్సిపాలిటిలో అభివృద్ధి పనులు, ఆత్మకూరు నియోజకవర్గం మూడు జాతీయ రహదారుల అనుసంధానంగా, భవిష్యత్తులో పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని, ఆ దిశగా వ్యాపారాభావృద్ధి, పర్యటకాభివృద్ధి దిశగా ఆలోచించి ప్రణాళికలను నెల రోజుల్లోపు సిద్ధం చేసి అందించాలని బృందం సభ్యులకు సూచించారు.



## అన్నవరంలోని గిరిజన, హరిజన కాలనీలో సిసి రోడ్లు శంకుస్థాపన చేసిన మండల వైసిపి అధ్యక్షులు

- పాలవల్లి మాలకొండారెడ్డి





**జలదంకి, జనవరి6(శ్రీచక్ర) :**

జలదంకి మండలం అన్నవరం గ్రామ హరిజన, గిరిజన కాలనీల్లో గడప గడపకు, మన ప్రభుత్వం కార్యక్రమం లో భాగంగా ఉదయగిరి నియోజకవర్గం సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి మంజూరు చేయించిన సిమెంట్ రోడ్లుకి శనివారం మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా జనరల్ సెక్రటరీ దామెర్ల దేవదాస్, సర్పంచ్ గుమ్మడి రమేష్ పాల్గొన్నారు. అనంతరం జల్ జీవన్ మిషన్ ద్వారా మంజూరు అయిన వాటర్ టాంక్ నిర్మాణ పనులను పరిశీలంచిన వైఎస్సార్సీపీ నాయకులు. వాటర్ టాంక్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి మేకపాటి రాజగోపాల్ రెడ్డిచే ప్రారంభోత్సవం చేయిస్తామని మాలకొండారెడ్డి తెలిపారు.

## సహకార సంఘ జిల్లా అధికారిని కలిసిన మలిరెడ్డి



**ఉదయగిరి/వింజమూరు, జనవరి 6 (శ్రీచక్ర) :**

జిల్లా సహకార శాఖ అధికారిణి సుధా భారతిని శనివారం నాడు వింజమూరు సొసైటీ అధ్యక్షులు మలిరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఆయన వింజమూరు మండల రైతులకు అందుబాటులో ఉండే విధంగా రెండు గోడములను నిర్మించేలా కృషి చేయాలని కోరినట్టు ఆయన తెలిపారు. ఈ గోడౌన్లో వలన మండల రైతులు తమ ధాన్యమైన సెనగలు ఇతర పంటలను నిల్వ ఉంచుకొని సరైన గిట్టుబాటు ధర ఉన్నప్పుడు వాడిని అమ్ముకునే విధంగా అవకాశం ఉంటుందని తెలిపారు. వర్షాకాలంలో పంటలు వచ్చినప్పుడు వీటిలో నిలువ చేసుకునేందుకు వీలుంటుంది అన్నారు. అలాగే సంఘానికి కొత్త పథకాలపై గురించి చర్చించినట్టు ఆయన తెలిపారు.

## బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ విజయవంతం చేయాలి



**ఉదయగిరి/వింజమూరు, జనవరి 6 (శ్రీచక్ర) :**

బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి తెలిపారు. శనివారం నాడు వింజమూరులో మండల నాయకులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం వేగవంతం కావాలని ఆయన అన్నారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం ప్రభుత్వం విజయం సాధిస్తుందని ప్రభుత్వం అధికారంలో రాగానే బాబు ఇచ్చిన కార్యక్రమాలన్నీ తప్పక నెరవేరుతాయని ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులను ప్రజలకు వివరించి అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిగా చూడాలని ఆశగా ఉన్నారన్నారు.బొల్లినేని వెంకట రామారావు ను ఎమ్మెల్యేగా గెలిపించి ఉదయగిరి కోటపై తెలుగుదేశం జెండా రెపరెపలాడేలా అందరం కలిసి సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధి అంటే బొల్లినేని అనే విధంగా ఉంటుందని అన్నారు .కావున ప్రతి కార్యకర్త ఒక సైనికులు నా పని చేసి తెలుగుదేశం జెండాను రెపరెపలాడించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు ఓంకారం వేణుగోపాల్, గురజాల వాసు నాయుడు, మాజీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, కొండపల్లి వెంకటేశ్వర్లు నాయుడు, దుద్దుగుంట శ్రీనివాసులు, అంకి పెద్దబ్బయ్య, తిరుపతి ఆచారి, షేక్ ఖాజావలి, అంచూరి శ్రీనివాసులు, అబ్దుల్ నబి, ఎరుకల నాయుడు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాన్ మెడలిస్ట్ సెటిల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్

**ఉదయగిరి/వింజమూరు, జనవరి 6 (శ్రీచక్ర) :**

వింజమూరులోని అగ్నిమాపక కేంద్రం నందు ఈనెల 12వ తేదీన నాన్ మెడలిస్ట్ షటిల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ ప్రారంభం అవుతుందని వి ఎస్ బి ఎ కార్యనిర్వహకులు బ్రహ్మం కాజా మొహిద్దీన్ మల్లికార్జునులు తెలిపారు. ఈ పోటీలకు ఎంట్రీ పీజు300 రూపాయలు ఈనెల 11వ తేదీ లోపల చెల్లించి తమ టీమును రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఈ పోటీలలో విజేతలైన మొదటి బహుమతి పదివేల116 రెండో బహుమతి 7116 మూడో బహుమతి 5116 నాలుగో బహుమతి 4116 రూపాయలు తో పాటు షీల్డ్ లు అందించబడుతుందని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనేవారు కొన్ని షరతులను పాటించాలని తెలిపారు ఆటలో తుది నిర్ణయం ఎంపైర్లే అని ఆట సమయానికి 30 నిమిషాలకు ముందుగా హాజరు కావాలన్నారు. మద్యం తాగిన వారు అర్హ్హురులని ఈ టోర్నమెంటు నాకౌట్ పద్ధతితో జరుగుతాయన్నారు. ఫైనల్ గేమ్ బెస్ట్ ఆఫ్ త్రీ పద్ధతిలో 21 పాయింట్లకు జరుపబడుతుందని తెలిపారు కావున ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఆధార్ గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకొని రావాలని అన్నారు. సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు 9989018171 8008377456 7013132759 ఈ నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

## లబ్ధిదారులకు సకాలంలో రేషన్ పంపిణీ చేయాలి



- జాయింట్ కలెక్టర్ రోనంకి కూర్మానాద్

**జలదంకి, జనవరి 6 (శ్రీచక్ర) :**

రేషన్ లబ్ధిదారులకు సకాలంలో రేషన్ సరుకులు పంపిణీ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రోనంకి కూర్మానాద్ తెలిపారు. శనివారం మండల కేంద్రమైన జలదంకి లో రేషన్ పంపిణీ చేస్తున్న వాహనాన్ని జాయింట్ కలెక్టర్ రోనంకి కూర్మనాద్ కావలి ఆర్డీఓ శీనా నాయక్ తో కలిసి తనిఖీ చేశారు. రేషన్ సరుకులు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ప్రతి ఒక్కరికి తరగతిన రేషన్ అందించాలని ఆయన కోరారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పెద్దలకు ఇబ్బంది లేకుండా త్వరితగతిన రేషన్ పంపిణీ పూర్తి చేయాలని వెల్లడించారు. అనంతరం అంగన్వాడి కేంద్రంని తనిఖీ చేశారు. పౌష్టికాహారం అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కార్మికుల సమ్మె నేపథ్యంలో సచివాలయం సిబ్బందిచే కేంద్రాలను నడిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ భరత్ కుమార్, ఆర్.ఐ శ్రీనివాసులు, వీఆర్వో చెన్న కృష్ణయ్య పాల్గొన్నారు.

## అంగనవాడి కార్యకర్త వనమ్మ కుటుంబానికి 70 వేలు ఆర్థిక సహాయం



- ఆల్ ఇండియా డాన్స్ కొరియో గ్రాఫర్. జానీ మాస్టర్

**సంగం, జనవరి 6 (శ్రీచక్ర) :**

సంఘం మండలంలోని తరుణవై గ్రామ పంచాయతీకి సంబంధించిన అంగనవాడి కార్యకర్త వనమ్మ గుండెపోటుతో మరణించడం జరిగింది. ఆ కుటుంబానికి జనసేన పార్టీ ఆధ్వర్యంలో డాన్స్ కొరియో గ్రాఫర్ జానీ మాస్టర్ చేతుల మీదగా చనిపోయిన వనమ్మ కుటుంబానికి 70 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిద్రపోతున్న పాలన సాగిచ్చే సమయంలో మేల్కొనే విధంగా అంగన్వాడీ కార్యకర్తలు అంతా నెల రోజులుగా మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చండి అంటూ ధర్నాలు చేస్తున్న పట్టించుకోని ప్రభుత్వానికి ఒక నిండు మహిళ మృతి చెందిన స్పందించకపోవడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. తోటి సిబ్బంది చేసే కార్యక్రమాలకు పాల్గొనే సమయంలో హఠాత్తుగా మరణించిన వనమ్మ కుటుంబానికి ఆయన సంతాపం తెలియజేశారు. మహిళలను హింసిస్తే ప్రభుత్వాలు కూలిపోతాయి అన్న సంగతి ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మున్సిపాలిటీలు అంగన్వాడీ కార్యకర్త యూనియన్లు ధర్నాలు చేసి మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చుకోవాలని కోరితే వారిపై చేతులు తో కొట్టడం ఇలాంటి పనులు మానుకోవాలని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం సామరస్యంగా అంగనవాడి కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకోల కిషోర్. జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకవర్గం ఉపాధ్యక్షులు. దాడి భాను కిరణ్. నాయకులు మావిళ్ళ ఆనందరావు జనసేన పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" కార్యక్రమంలో తిరుపతి రురల్ జనసేన అధ్యక్షులు వెంకట్ రాయల్





**తిరుపతి రూరల్, జనవరి 6 (శ్రీచక్ర) :**

చంద్రగిరి నియోజకవర్గం, తిరుపతి రురల్ మండలం – అవిలాల నందు "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" "బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా శనివారం తిరుపతి రురల్ మండల జనసేన అధ్యక్షులు వెంకట్ రాయల్ ఆధ్వర్యంలో తిరుపతి రురల్ జనసేన ప్రధాన కార్యదర్శి రంజిత్, తిరుపతి రురల్ ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, అవిలాల వైస్ ప్రెసిడెంట్ వేలు, ఈశ్వర్, సంతోష్, ఎర్రబాబు ఇతర జనసైనికులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# పల్లెల్లో పర్యటిస్తూ.. అందరినీ పలుకరిస్తూ..!





- సంక్షేమ సారథికి మరోసారి పట్టం కట్టాలని విజ్ఞప్తి
- గడప గడపలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అపూర్వ స్వాగతం

**చంద్రగిరి, జనవరి 6 (శ్రీచక్ర) :**

"పల్లెల్లో పర్యటిస్తూ.. కనిపించే ప్రతి ఒక్కరినీ పలుకరిస్తూ యోగ క్షేమాలు అడగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పట్ల జనం సానుకూలత వ్యక్తం చేస్తున్నారు." చంద్రగిరి పంచాయతీ పరిధిలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నిర్వహించారు. గాండ్ల వీధి, చాకలి వీధి, విజయ నగర్ కాలనీలో పర్యటించారు. గ్రామ దేవతలకు పూజలు చేసిన తర్వాత గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ జాబితాను అందజేశారు. ఆ తర్వాత ప్రతి ఇంటా లబ్దిదారులతో మాట్లాడి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ప్రతి వీధిలో స్థానిక ప్రజలు హర్షిత్ రెడ్డికి హారతులు పట్టి సాదరంగా ఆహ్వానించగా ప్రతి ఇంటా కరోనా సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన మేలును గుర్తు చేసుకుని మోహిత్ రెడ్డిని ఆదరిస్తామని మాట ఇచ్చారు. అంతటా.. అపూర్వ స్వాగతం..! రాజకీయ పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మంచి పనులతో ఆయన కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి అపూర్వ స్వాగతం లభించింది. చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన అభివృద్ధి గురించి హర్షిత్ రెడ్డి వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆదరించాలని కోరారు. గ్రామాల్లో రాజకీయ కక్షలకు అవకాశం లేకుండా అందరినీ సమానంగా చూసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి తీరు పట్ల స్థానిక ప్రజలు సర్వత్రా హర్షం వ్యక్తం చేశారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని హర్షిత్ రెడ్డి మండల అధికారులకు విన్నవించారు.

## టీటీడీ ఇంజనీర్స్ అసోసియేషన్ డైరీని ఆవిష్కరించిన టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి



**తిరుపతి, జనవరి 6 (శ్రీచక్ర) :**

టీటీడీ ఇంజినీర్స్ అసోసియేషన్ 2024 సంవత్సర నూతన డైరీని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి ఆవిష్కరించారు. స్థానిక పద్మావతి పురంలోని భూమన నివాసం వద్ద శనివారం ఉదయం ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకు మునుపు భూమన కరుణాకర రెడ్డి ని అసోసియేషన్ ప్రతినిధులు పుష్ప గుచ్చం సమర్పించి, సత్కరించారు. రానున్న ఎన్నికల్లో తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి భూమన అభినయ్ రెడ్డికి ఓట్లు వేసి, అఖండ మెజారిటీతో గెలిపించు కుంటామనిప్రకటించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్అధ్యక్షుడు మల్లికార్జున కార్యదర్శి సురేష్ రెడ్డి, కోశాధికారి వెంకట రామయ్య, ప్రతినిధులు ప్రసాద్ రెడ్డి,పార్థసారధి, జె సుబ్రహ్మణ్యం, జానకి ముని రామ్, బాల వరదరాజు, చంద్రశేఖర్, బాలు, వంశీకృష్ణ, ముత్తు, రవికుమార్, దామోదరం, నాగరాజు పాల్గొన్నారు.

## గూడూరులో రోడ్లు పగలగొట్టేస్తున్నా పట్టించుకోరా




**గూడూరు రూరల్, జనవరి 6 (శ్రీ చక్ర) :**

గూడూరు మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి అయినా ఈ సమస్య ను పరిష్కరిస్తారా లేదా గూడూరు లో ఏజీ %ఽ%పీ గ్యాస్ కంపెనీ నిర్వాకంగత సంవత్సరంనుండి, గూడూరు లోని ప్రధాన రోడ్లు, వీదులలో, చిన్న చిన్న సంధులలో కూడా సిమెంట్ రోడ్లు పగలకొట్టిగ్యాస్ కంపెనీ పనులను చేసిన నిర్వాహకులు ఇప్పటికీ చాలా చోట్ల మట్టి మాత్రమే తోలి గుంటలను కప్పిపుచ్చే మార్గం చేసి, అవినీతి కి పాల్పడిన మున్సిపాలిటీ కమిషనర్ గ్యాస్ కంపెనీ నిర్వాహకులు ముందుగానే దాదాపు 50లక్షలు రూపాయలను, రోడ్లు పగలగొట్టిన స్థానం లో వాటిని మరలా యధాస్థితిలో తెచ్చేందుకు ఇచ్చినట్లు తెలుపుతున్న గ్యాస్ కంపెనీ నిర్వాహకులు గూడూరు మునిసిపల్ కమిషనర్ ను పలుమార్లు, గూడూరు లో గ్యాస్ కంపెనీ వాళ్ళు రోడ్లు పగలకొట్టిగ్యాస్ లైన్ వేస్తున్నారు అని పిర్యాదు చేస్తే, దానికి సమాధానం గా రోడ్లను మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పునరుద్దరణ చేస్తామని చెప్పి నెలలు గడిచినా ఇప్పటి వరకు ఒక్క దగ్గర కూడా సిమెంట్ రోడ్డు వేసిన దాఖలాలు లేవు మరో సారి గ్యాస్ కంపెనీ నిర్వాహకులకు గూడూరు లో గ్యాస్ లైన్ వేసేందుకు అనుమతి లేదు అని చెబుతున్న మున్సిపాలిటీ కమిషనర్ దాదాపు గత నాలుగు నెలలు నుండి గూడూరు మునిసిపల్ కమిషనర్ మీద అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని, అసలు గూడూరు లోని సమస్యలు పట్టించుకోడు అని అపవాదు వుంది అని సోషల్ మీడియా లో కోడై కూస్తుంది అసలు గూడూరు మునిసిపల్ ప్రత్యేక అధికారి గూడూరు లో ఉన్నా, లేనట్టే. ఎందుకంటే ఆయన ఎప్పుడు కోట, చిట్టమూరు లోనే అభివృద్ధి చూస్తుంటాడు. గూడూరు మున్సిపాలిటీ ఏమైపోయినా పట్టించుకోరు ప్రస్తుతం గూడూరు లో మునిసిపల్ పారిశుధ్య కార్మికులు ధర్నా చేస్తున్న సందర్భంగా, చెత్తను తొలగించడానికి ప్రత్నామ్యాయం చూపకపోవడం కూడా గూడూరు మునిసిపల్ ప్రత్యేక అధికారి అయిన గూడూరు ఆర్డీఓ కి గూడూరు అంటే ఎంత ఇష్టమో అర్థం అవుతుంది గూడూరు లో ప్రజాప్రతినిధి మాత్రం త్వరలోనే గూడూరు మున్సిపాలిటీ లో చెత్తను తొలగించే పరిష్కారం చూపుతాం అని, నీటి సమస్యలు లేకుండా చూస్తామని హామీ ఇవ్వడమే కానీ, ఎక్కడ కూడా ఆచరణ లోకి వచ్చిన దాఖలాలు లేవు ప్రస్తుతం గూడూరు మొత్తం చెత్త రోడ్ల మీద వేయడం వల్ల కంపు కంపు కొడుతోంది. ఇదేనా ప్రత్నామ్యాయం అంటే అసలు ఇది మున్సిపాలిటీ కమిషనర్ అలసత్వమా? లేకపోతే ప్రజాప్రతినిధి ఒత్తిడి వల్ల మౌనం గా వున్నాడా మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి మాత్రం, పేరుకే మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి. అందుకే నేను అందరికంటే ప్రత్యేకం అంటూ, గూడూరు లో సమస్యలు పట్టించుకోకుండా సైలెంట్ గా ఉంటున్న ప్రత్యేక అధికారి అయినగూడూరు ఆర్డీఓ గూడూరు మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి అయినప్పటినుండి మొదట్లో గూడూరు లో సమస్యలు మీద దృష్టి, వాటిపై చర్యలు తీసుకుంటామని చెప్పిన గూడూరు ఆర్డీఓ ఎందుకు వెనకడుగు వేశారు ఒక డివిజనల్ నాయమూర్తి అయివుండి, ఆయన విచారణ చేసిన, పిర్యాదు లలో ఒక్కరిపై కూడా ఎందుకు చర్యలు తీసుకోలేదు. మొదట్లో చూపించినంత శ్రద్ధ ఇప్పుడు ఎందుకు చూపించడం లేదు ఒకప్పుడు గూడూరు మున్సిపాలిటీ లో కొన్ని సమస్యలు వస్తే వాటిని కలెక్టర్ దగ్గరికి తీసుకొని వెళ్లి పరిష్కారం చూపిన ఎమ్మెల్సీ మేరిగమురళీ అయినా పరిష్కారం చూపుతారా ఎందుకంటే గూడూరు లో మున్సిపాలిటీ కమిషనర్, మునిసిపల్ ప్రత్యేక అధికారి, ప్రజా ప్రతినిధి కూడా పట్టించుకోవడం లేదు. కాబట్టి ఎమ్మెల్సీ మేరిగఅయినా ఈ సమస్య కు పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోగలరు అని గూడూరు పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు గతంలో ఈ ఏజీ %ఽ%పీ గ్యాస్ కంపెనీ ఎక్కడ పడితే అక్కడ రోడ్లు తవ్వేసి, వాటిని పూడ్చకుండా వదిలేయడం తెలిసిందే.ఒక దగ్గర అయితే ద్విచక్ర వాహనం తో పాటు ఇద్దరు యువకులు, గ్యాస్ కంపెనీ వాళ్ళు తవ్విన గుంటలో పడి రాత్రంతా ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కు బిక్కు మని చూసిన సంఘటన గూడూరు ప్రజలకు తెలిసిందే.అటువంటి సంఘటన లు మళ్ళీ మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని ఎమ్మెల్సీ మేరిగమురళీ ని గూడూరు పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.



## ప్రతి ఇంటి బాధ్యత మోస్తా..

- ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతా..
- సైకిల్ ఎక్కిన 27 రజక కుటుంబాలు..
- వెల్లువెత్తిన అభిమానం.. సెల్ఫీలతో సంబరం : పులివర్తి నాని







**తిరుపతి రూరల్, జనవరి 6 (శ్రీచక్ర) :**

ఒక్క అవకాశం ఇస్తే ప్రతి ఇంటి బాధ్యత మోస్తానని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని""బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా శనివారం తిరుపతి రూరల్ మండలం, అవిలాల పంచాయితీ, వినాయక నగర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను గురించి వివరించారు. గడిచిన నాలుగున్నర ఏళ్లలో నియోజకవర్గంలో ఏ ఒక్క అభివృద్ధి జరగలేదని ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధికి అర్థం చెపుతానని పులివర్తి నాని అన్నారు. అవిలాల పంచాయితీలో గత వారం నుంచి పర్యటిస్తున్నానని ఎక్కడ చూసినా మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తోందన్నారు. పారిశుధ్యం అధ్వాన్నంగా తయారైందని అన్నారు. వేల కోట్లు రూపాయలు ఖర్చు చేస్తున్నామని చెపుతున్న ఎమ్మెల్యే... గెలిచిన తర్వాత ఒక్కసారైనా అవిలాల పంచాయితీలో పర్యటించారా... అని ప్రశ్నించారు. ఏళ్ల తరబడి నివాసం ఉంటున్నా ఇంటి పట్టాలు మంజూరు చేయకపోవడం దుర్మార్గం అని మండిపడ్డారు. మరో పక్క నిత్యావసర ధరలు పెరుగుదల, విద్యుత్ చార్జీల మోత, పెట్రోల్, డీజిల్ ధరల మంట ఇలా అన్ని విధాలా ప్రజలకు ఈ వైసీపీ ప్రభుత్వం ప్రజలకు నరకం చూపిస్తుందని ఆరోపించారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేవు. రైతులకు గిట్టుబాటు ధరలు లేవు. కర్షక, కార్మిక సోదరులకు పనికి తగిన వేతనాలు లేవు.. ఇదేనా మీ పాలనా అని నిలదీశారు. ఎప్పుడెప్పుడు ఎన్నికల వస్తాయా అని ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఖచ్చితంగా తగిన గుణపాఠం చెపుతామన్నారని పులివర్తి నాని అన్నారు.సైకిల్ ఎక్కిన 27 రజక కుటుంబాలు... అవిలాల పంచాయితీలో రజక సామాజిక వర్గానికి చెందిన 27 కుటుంబాలు టిడిపిలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు పులివర్తి నాని... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివర్తి నాని పై వున్న నమ్మకం, నియోజకవర్గ అభివృద్ధి ఆయనతోనే సాధ్యమని నమ్మి పార్టీలో చేరడమైంద న్నారు.వెల్లువెత్తిన అభిమానం.. సెల్ఫీలతో సంబరం... గత వారం నుంచి అవిలాల పంచాయితీలో విస్తృతంగా పర్యటిస్తున్న పులివర్తి నానిని కలిసేందుకు అభిమానులు భారీగా వస్తున్నారు. ఆయనతో సెల్ఫ్ లు తీసుకుని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈసారి గెలుపు మీదేనని ఆయనకు హామీ ఇస్తున్నారు. వారి అభిమానానికి పులివర్తి నాని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో రజక నాయకులు రాజశేఖర్, ఈశ్వర్, నూర్ బాషా, టీడీపీ జనసేన, నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## లారీ ఢీ వ్యక్తి దుర్మరణం

- మహిళకు గాయాలు
- పోర్ట్ రోడ్డు వద్ద ప్రమాదం





**గూడూరు రూరల్, జనవరి 6 (శ్రీచక్ర) :**

మనుబోలు చెన్నై కలకత్తా 16 నెంబర్ జాతీయ రహదారిపై శనివారం ఉదయం 6 గంటల సమయంలో పోర్ట్ రోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వెంకటాచలం మండలం ఇడిమేపల్లి గ్రామానికి చెందిన గుర్తు తెలియని వ్యక్తి దుర్మరణం చెందాడు. వెంకటాచలం నుండి టీవీఎస్ ఎక్సెల్ లో సొంత గ్రామమైన ఇడమేపల్లికి వెళుతుండగా పోర్ట్ రోడ్డు వద్ద వెనక నుండి లారీ ఢీకొంది. ఈ తీవ్రతకు ఎక్సెల్ నడుపుతున్న వ్యక్తి లారీ వెనక చక్రాలు కింద పడి క్షణాలలో ప్రాణాలు వదిలాడు టీవీఎస్ ఎక్సెల్ వెనుక కూర్చొని ఉన్న మహిళ కు కూడా గాయాలు తగిలాయి ఈ ప్రమాదంతో ఇక్కడ కొంతసేపు గందరగోళం నెలకొని ట్రాఫిక్ అంతరాయం కలిగింది. లారీ డ్రైవర్ పరారయ్యాడు కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు.



## సర్పంచ్ కె.రామచంద్రరెడ్డి సతీమణి మధురెడ్డికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు



**తిరుచానూరు, జనవరి 6 (శ్రీచక్ర) :**

తిరుచానూరు సర్పంచ్ కె.రామచంద్ర రెడ్డి సతీమణి మధు రెడ్డి కి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బ్రాహ్మణపట్టు ఎంపీటీసీ బి.యోగానంద రెడ్డి, ముండ్లపూడి సర్పంచ్ సురేష్ రెడ్డి (సూరి), అబ్దుల్ బాషా, వాసు, చంద్రశేఖర్.

# మున్సిపల్ కార్మికుల సమ్మెకు యునైటెడ్ ఫోరం మద్దతు





**గూడూరు, జనవరి 6 (శ్రీ చక్ర) :**

గూడూరు పురపాలక సంఘ కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు చేపట్టిన నిరవధిక దీక్షలు శనివారంతో 12వ రోజుకు చేరుకున్నాయి. ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీస్ యునైటెడ్ ఫోరం కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా ఆ ఫోరం జాతీయ అధ్యక్షులు డేగా రవి రాఘవేంద్ర మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. రోజూ వేకువజామున లేచి మధ్యాహ్నం వరకూ పనిచేస్తే తప్ప పట్టణం పరిశుభ్రంగా మారదన్నారు. మనకోసం పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల కోరికలు తీర్చాల్సిన కనీస బాధ్రత ప్రభుత్వంపై ఉందన్నారు. ఐదు నెలలుగా కొంతమంది కార్మికులకు జీతాలు చెల్లించకపోవడం దారుణమన్నారు. వెంటనే బకాయిలు చెల్లించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఫోరం ఆధ్వర్యంలో కార్మికులకు సంఘీభావంగా ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఫోరం ఎస్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మాకాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రజలందరూ ఇళ్లలో ఉంటే కాలువలలో పూడికతోపాటు పారిశుద్ధ్యం మెరుగుకు ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించారన్నారు. అటువంటి కార్మికులకు ఎంతచేసినా తక్కువేనన్నారు. అంతకుముందు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఫోరం బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు పొట్టెళ్ల పెంచల్ యాదవ్, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు గోపాల్, జిల్లా నాయకులు సాంబమ్మ, వెంకటేశ్వర్లు, సీఐటీయూ నాయకులు గోపీనాథ్, పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## హారతి పట్టి.. ఆత్మీయతను పంచి..!

- ప్రతి గడపలో సంక్షేమ వెలుగులు
- వేమూరులో చెవిరెడ్డి లక్ష్మీ పర్యటన





**తిరుపతి, జనవరి 6 (శ్రీచక్ర) :**

చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును వివరిస్తూ.. ఇంకా చేయాల్సిన పనులను తెలుసుకుని పరిష్కారం చేస్తామని హామీ ఇస్తూ ఎమ్మెల్యే చెవిరెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ చేపట్టిన గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమం విజయవంతంగా సాగింది. తిరుపతి రూరల్ మండలం వేమూరు గ్రామంలో శనివారం గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి వివరించారు. గత ఎన్నికల్లో తన భర్త చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పట్ల చూపిన ఆదరణకు కట్టుబడి నిరంతరం ప్రజల అవసరాలు తీర్చుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ అందజేశారని వివరించారు. వచ్చే ఎన్నికల్లో తన బిడ్డ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేయగా జనం నుంచి సానుకూలత వ్యక్తమైంది. కరోనా సమయంలో చేసిన మేలును తలుచుకున్న కొంత మంది మహిళలు, వయోవృద్ధులు తప్పకుండా చెవిరెడ్డి బిడ్డ మోహిత్ రెడ్డికి ఓటు వేసి రుణం తీర్చుకుంటామని మాట ఇచ్చారు. యువకుడు, చదువుకున్న వ్యక్తి, పెద్దల పట్ల గౌరవం కలిగిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రజా జీవితంలోకి వచ్చినందున అతన్ని అక్కున చేర్చుకుని ఆదరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీటీడీ చైర్మన్ భూమన కలిసిన నేదురుమల్లి రామన్న



- తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన నేదురుమల్లి

**వెంకటగిరి, జనవరి 6 (శ్రీ చక్ర) :**

తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధిగాంచిన వెంకటగిరి స్వరూపిణి శ్రీ పోలేరమ్మ అమ్మవారి క్యాలెండర్‌ను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి అదే క్రమంలో తిరుపతి జిల్లా కలెక్టర్ కె. వెంకట రమణారెడ్డి కలిసి పూల మొక్క అందించి దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధిగాంచిన శక్తి స్వరూపిణి శ్రీ పోలేరమ్మ అమ్మవారి క్యాలెండర్ అందజేశారు.

## జగన్ మోహన్ రెడ్డి పరిపాలన చెల్లి షర్మిలకి నచ్చకపోవడం కాంగ్రెస్ పార్టీలో చేరారు

- మాజీ కేంద్ర మంత్రి చింతామోహన్



**వెంకటగిరి, జనవరి 6 (శ్రీచక్ర) :**

వెంకటగిరి పట్టణంలోని పోలేరమ్మ ఆర్చ్ కూడలి వద్ద మాజీ కేంద్రమంత్రి చింతామోహన్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ చింతామోహన్ మాట్లాడుతూ ప్రత్యేక హోదాతోనే ఏపీకి అభివృద్ధి సాధ్యమని అన్నారు. రాష్ట్రంలో అంగన్ వాడీలు,మున్సిపల్ సిబ్బందిలతోపాటు అన్ని ప్రభుత్వ శాఖలు సమ్మెలో ఉండడంతో రాష్ట్రంలో పరిపాలన కుంటుపడిందని చింతమోహన్ ఆరోపించారు. సీఎం జగన్ మోహన్ పాలన సొంత చెల్లి షర్మిల కి కూడ నచ్చకపోవడంతోనే కాంగ్రెస్ పార్టీలో చేరిందని ఆయన విమర్శించారు. అదేవిధంగా రానున్న 2024 ఎన్నికలలో వైఎస్ఆర్ పార్టీని ప్రజలు ఆదరించాలని ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రోడ్లు అద్వానంగా మారాయని పేద ప్రజలకు నిత్యవసర సరుకులు రేట్లు విపరీతంగా పెరగడంతో పేద ప్రజలు మధ్యతరగతి ప్రజలు బతకలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు. ఆర్టీసీ చార్జీలు పెరగడంతో పేద ప్రజలు బస్సు ఎక్కే పరిస్థితుల్లో లేరని తెలిపారు.

## అంగన్‌వాడీలపై ప్రభుత్వం ఉక్కుపాదం

- 6 నెలలు సమ్మెలు, ఆందోళనలు చేయకుడదు
- సమ్మె నిషేధిస్తూ జీవో నెం 2 విడుదల
- అంగన్‌వాడీలు సెక్షన్ 39 పరిధిలోకి



**బాలాయపల్లి, జనవరి 6 (శ్రీచక్ర) :**

పనికి సరిపడ్డా వేతనం ఇవ్వాలని గత 26 రోజులు నుంచి అంగన వాడిలు చేస్తున్నా ఉద్యమంపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. వారిపై ఎస్మా ప్రయోగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆరు నెలల పాటు ఎలాంటి సమ్మెలు, ఆందోళనలు చేయొద్దని ఆదేశాలు జారిచేయడం జరిగింది.జీతాలు గ్రాట్యుటీ పెంపుతోపాటు ఇతర సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్నారు.ప్రభుత్వం దఫదఫాలుగా చర్చలు జరిపిన వారి డిమాండ్లపై పరిష్కార మార్గం చేపట్టలేకపోయింది. ఆర్థికభారం పడని వాటికి ఓకే చెప్పింది కానీ జీతాల పెంపుపై వారికి హామీ ఇవ్వలేదు.

**సమ్మె నిషేధిస్తూ జీవో నెం 2 విడుదల..**

అంగన్‌వాడీలతో ప్రభుత్వం చర్చలు జరిపినా, బెదిరించినా సమ్మె విరమించడం లేదని ఇప్పుడు అంగన్‌వాడీల సేవలను అత్యవసర సర్వీసు కిందకు తీసుకొస్తూ జీవో రిలీజ్ చేసింది. అంతే కాకుండా ఇలాంటి సర్వీసుల్లో ఉన్న వారు ఆరు నెలల పాటు సమ్మెలు చేయకూడదని ఎస్మాని ప్రయోగించింది. ఈ మేరకు జీవో నెంబర్ 2ను రిలీజ్ చేసింది.ఇక ఎస్మా ప్రయోగించిన ప్రభుత్వం అంగన్వాడీల జీతాల్లో కూడా కోత పెట్టింది. అంగన్‌వాడీ వర్కర్లు, సహాయకులకు వేతనాల్లో మూడు వేలు తగ్గించి వారి వారి ఖాతాల్లో డబ్బులు జమ చేసింది.

**సెక్షన్ 39 పరిధిలోకి అంగన్‌వాడీలు..**

2013లో తీసుకొచ్చిన జాతీయ ఆహార భద్రత చట్టంలోని సెక్షన్ 39 పరిధిలోకి అంగన్వాడీలు వస్తారని ప్రభుత్వం వాదిస్తోంది.అందుకే అంగన్ వాడీలపై ఎస్మా ప్రయోగించిందో. ఈ ఎస్మాను 1981లో తీసుకొచ్చారు. ఈ చట్టం ప్రకారం ప్రభుత్వ ఆదేశాలు ఉల్లంఘించి సమ్మెలు చేస్తే చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉల్లంఘించి సమ్మెలు చేస్తే చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంది. అంగన్‌వాడీలను విధుల నుంచి పూర్తిగా తోలగిం చ వచ్చు.ఇక వారిపై చట్టపరమైన చర్యలు తీసు కొని కేసులు పెట్టవచ్చు. ఈ కేసుల్లో సమ్మెచేసిన వారికి ఆరు నెలలు జైలు శిక్ష విదించ వచ్చు, అంతేకాకుండ సహకరించిన వారికి ఏడాది జైలు శిక్ష విధించే అవకాశం ఉంది.

## శ్రీనివాసునికి ధనుర్మాసంలో తిరుప్పావై సేవ



**వెంకటగిరి, జనవరి 6 (శ్రీచక్ర) :**

వెంకటగిరి పట్టణంలోని కర్ణ కమ్మ వీధిలో శ్రీ హరి హర క్షేత్రంలో వైభవంగా శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి కి ధనుర్మాసం సందర్భంగా శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామికి వైభవంగా తిరుప్పావై సేవ అలం కరణ ప్రత్యేకంగా భక్తులను ఆకట్టుకు న్నది.ప్రతి ఏడాది ధనుర్మాసంలో స్వామివారికి అభిషేకములు పూజలు తో పాటు తిరుప్పావై సేవలో భాగంగా పలు రకాల పుష్పాలు తీపి పదార్థాలతో స్వామివారి అలంకరణ నిర్వహించారు. ప్రత్యేక అలంకరణను భక్తులు దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకుతీర్థప్రసాదాలు పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకులు మణికంఠ శర్మ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బీరం రాజేశ్వరరావు, వల్లభనేని మధు నాయుడు, ఢిల్లీ బాబు, బాబీ శర్మ, మధు, రాము, మరియు దేవస్థానం నిర్వాహకులు భక్తులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో తొందరపాటు

- ప్రభుత్వాన్ని నిలదీయడం లక్ష్యంగా ప్లాన్

**హైదరాబాద్, జనవరి6(శ్రీచక్ర) :**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిప్పటి నుంచి రెండు గ్యారెంటీల అమలుకు శ్రీకారం చుట్టారు. ఎన్నికల ప్రచారంలో చెప్పిన హామీల ప్రకారం మరిన్ని పథకాలను అమలు చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో కొన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడంపై కాంగ్రెస్ అశ్రద్ధ వహిస్తోందంటూ బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. అందుకుగాను రేవంత్ సర్కార్‌పై యుద్ధం ప్రకటించింది బీఆర్ఎస్. రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలపాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చింది. మరి, ఈ నిరసనలు ఎందుకో? దేనికోసమో ఇప్పుడు తెలుసుకుందాం. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై ఆందోళనలకు సిద్ధమవుతోంది బీఆర్ఎస్. సిద్ధమవడమే కాదు.. ఆల్రెడీ నిరసనలకు పిలుపునిచ్చేసింది ప్రతిపక్షం. గృహలక్ష్మి, దళితబంధు, గొర్రెల పంపిణీ వంటి సంక్షేమ పథకాలను కొనసాగించాల్సిందే అంటోన్న బీఆర్ఎస్.. వాటిని రద్దుచేస్తే ఊరుకునేది లేదంటూ వార్నింగ్ ఇస్తోంది. ప్రజలకు లబ్ది చేకూర్చే సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేయడమంటే బలహీనవర్గాలకు తీరని ద్రోహం చేయడమేనని మండిపడుతోంది. పార్టీ నేతలు, శ్రేణులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన కేటీఆర్, హరీష్.. ఆయా పథకాలను రద్దుచేస్తే పెద్దఎత్తున నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రజలకు లబ్ది చేకూర్చే పథకాలను రద్దుచేస్తే చూస్తూ ఊరుకోబోమంటూ అల్టిమేటం ఇచ్చారు కేటీఆర్. ప్రజాసంక్షేమం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి, దళితబంధు లాంటి పథకాలను కొనసాగించాల్సిందేనని డిమాండ్ చేశారు. ఒకవేళ ఈ పథకాలను రద్దుచేస్తే మాత్రం పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. పట్టణాల అభివృద్ధికి గత ప్రభుత్వం కేటాయించిన నిధులను కూడా నిలిపివేస్తున్నారని మండిపడ్డారు. ఇలాగైతే ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ రోడ్ల అభివృద్ధి నిలిచిపోతుందని ఆవేదన వ్యక్తంచేశారు కేటీఆర్. వీటన్నింటిపై ఎక్కడికక్కడ నిరసనలు తెలపాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నేతలకు సూచించారు. ప్రజాసంక్షేమం కోసం లబ్దిదారుల తరపున ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు.

## మాజీ రాష్ట్రపతితో సీఎం భేటీ

- మాజీ గవర్నర్ నరసింహన్ రాక

**హైదరాబాద్,జనవరి6(శ్రీచక్ర) :**

హైదరాబాద్ రాజ్‌భవన్‌లో మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను సిఎం రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువా కప్పి సన్మానించారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఇదిలావుంటే మాజీ గవర్నర్ నరసింహన్ శనివారం సిఎం రేవంత్‌ను కలిశారు. మర్యాదపూర్వకంగానే కలిసినట్లు తెలిపారు. సిఎం ఆయనను ఉచితరీతిన సత్కరించారు. తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి ఆదరణ లభించి కాంగ్రెస్ అధికారం చేపట్టింది. సిఎంగ ఆరేవంత్ ప్రమాణం చేసి పాలన సాగిస్తున్నారు. సరిగ్గా నెలరోజులు కావచ్చింది. ఈ క్రమంలో ఇద్దరు ప్రముఖులను కలవడం విశేషం.




## అనుష్క సలహాలనే పాటిస్తున్నాను : ఆశ్రిత వేముగంటి

ఆశ్రిత వేముగంటికి భారతనాట్యంలోను .. కూచిపూడిలోను మంచి ప్రవేశం ఉంది. దేశ విదేశాల్లో అనేక ప్రదర్శనలు ఇచ్చారు. అయితే 'బాహుబలి 2'లో 'కన్నా నిదురించరా .. ' అనే పాటతోనే ఆమె అందరికీ తెలిశారు. ఆ పాటకి ఆమె ప్రత్యేకమైన ఆకర్షణగా నిలిచారు. ఆ తరువాత కూడా ఆమె 'యాత్ర' .. 'డియర్ కామ్రేడ్' .. 'క్రాక్' తదితర సినిమాలలో చేశారు. తాజాగా 'ఐ డ్రీమ్' వారికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆశ్రిత వేముగంటి మాట్లాడుతూ, 'బాహుబలి 2' తరువాత నాకు చాలా ఆఫర్లు వచ్చాయి. కానీ నాకు నచ్చినవి... చేసినవి చాలా తక్కువ. కొన్ని సినిమాల్లో నా పాత్ర గురించి చెప్పినదానికి .. తెరపై చూపించిన దానికి కాస్త తేడా కనిపించింది" అని అన్నారు. గోపీచంద్ మలినేని గారు మాత్రం 'క్రాక్' సినిమా కోసం ఏదైతే చెప్పారో .. అలాగే చూపించారు. ఆ సినిమా నాకు మంచి పేరు తెచ్చిపెట్టింది. వ్యక్తిగతమైన .. వృత్తి పరమైన విషయాలను ఎలా బ్యాలెన్స్ చేయాలనే విషయంలో అనుష్క గారు నాకు ఇచ్చిన సలహాలనే నేను పాటిస్తూ వెళుతున్నాను" అంటూ చెప్పుకొచ్చారు.



# గుంటూరు కారం భలే క్రేజీ

అతడు, ఖలేజా చిత్రాల తర్వాత త్రివిక్రమ్-మహేశ్ బాబు కాంబినేషన్లో వస్తున్న చిత్రం 'గుంటూరు కారం' పై ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ఈ చిత్రంలో లిరికల్ సాంగ్స్ లక్షల వ్యూస్‌తో యూట్యూబ్‌ను షేక్ చేస్తున్నాయి. ఇప్పుడు సినిమా ప్రీమియర్ షో విషయంలోను రికార్డు సృష్టించింది. 'గుంటూరు కారం' కోసం జనవరి 11న అమెరికాలో 5,408 ప్రీమియర్ షోలు వేయనున్నారు. తెలుగు సినిమాకు ఇన్ని షోలు వేయడం రికార్డని చిత్ర బృందం తెలిపింది. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో నిర్మాత నాగవంశీ సినిమాపై మరోసారి ధీమా వ్యక్తం చేశారు. సినిమా అద్భుతంగా వచ్చిందనీ, తమన సంగీతం, బ్యాగ్రౌండ్ స్కోర్ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్తుందని చెప్పారు. అయితే ఈ చిత్రం ప్రీ రిలీజ్ వేడుక శనివారం హైదరాబాద్‌లో జరగాల్సి ఉంది. కానీ సెక్యూరిటీ, పోలీసు అనుమతులు ఇతర కారణాలతో ఈవెంట్ వాయిదా పడింది. ఈ విషయంలో మాత్రం అభిమానులు నిరుత్సాహపడుతున్నారు. శ్రీలీల, మీనాక్షి చౌదరి ఈ చిత్రంలో కథానాయికలుగా నటించారు.




### నా సామిరంగా కథపై అప్పుడే ఊహాగానాలు

నాగార్జున, అల్లరి నరేష్, రాజ్ తరుణ్ నటిస్తున్న 'నా సామిరంగ' సినిమా సంక్రాంతి సందర్భంగా జనవరి 14న విడుదలవుతోంది. విజయ్ బిన్నీ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఇందులో ఆషిక రంగనాథ్, రుస్కర్ ధిల్లాన్, మిర్న కథానాయికలుగా నటిస్తున్నారు. ఈ సినిమా నుండి ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, పాటలు ఇప్పటికే బాగా ప్రాచుర్యం పొందాయి. ఈ సినిమాకి ఆస్కార్ విన్నర్ ఎంఎం కీరవాణి సంగీతం సమకూర్చుస్తున్నారు. ఈ సినిమాకి సుమారు రూ. 45 కోట్ల వరకు అయిందని పరిశ్రమలో టాక్ నడుస్తోంది. అందుకే ఈ సినిమాని ఎట్టి పరిస్థితుల్లో సంక్రాంతికి విడుదల చెయ్యాలని అనుకొని, విడుదల చేస్తున్నారు. ఎందుకు ఈ సినిమా సంక్రాంతికి విడుదలవ్వాలని ఈ చిత్ర నిర్వాహకులు పట్టు పట్టారు అంటే, ఈ సినిమా కథా నేపథ్యం అటువంటిది అని అంటున్నారు. ఇకపోతే ఈ సినిమా కథ కొంచెం లీకయింది. ఈ సినిమా కథ మొత్తం మూడు రోజుల్లో జరిగే కథ అని అంటున్నారు. మధ్యలో ఫ్లాష్ బ్యాక్ సన్నివేశాలు తప్పితే ఈ సినిమా కథ భోగి నాడు మొదలై కనుమ నాడు ముగుస్తుంది అని అంటున్నారు. అందుకే ఇది సంక్రాంతి పండగ నేపథ్యం వున్న కథ అని అందుకే సంక్రాంతికి విడుదలైతేనే బాగుంటుందని చిత్ర నిర్వాహకులు రాత్రి పగలు పని చేసి సినిమాని పూర్తి చేసినట్టుగా తెలుస్తోంది. భోగి నాడు ఏమి జరిగింది, దానివల్ల ఎదురయ్యే సంఘటనలు ఏంటి, మళ్ళీ కనుమ నాడు ఈ కథ ఎలా పూర్తయింది అనేదే సినిమా అని అంటున్నారు. ఈ సినిమాకి చిట్టూరి శ్రీనివాస్ నిర్మాత. నాగ్ చాలా రోజుల తర్వాత నటిస్తున్న పూర్తిస్థాయి మాస్ ఎంటర్టైనర్ 'నా సామిరంగ'. అల్లరి నరేష్, రాజ్ తరుణ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సంక్రాంతి కానుకగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్‌తో పాటు ఫస్ట్ సింగిల్, అల్లరి నరేష్ ఇంట్రోను చిత్రబృందం విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది.




## గీతాంజలి మళ్లీ వచ్చింది..ఫస్ట్ లుక్ విడుదల

టాలీవుడ్ హీరోయిన్ అంజలి టైటిల్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం గీతాంజలి మళ్లీ వచ్చింది. 2014లో కామెడీ అండ్ హార్రర్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన సూపర్ హిట్ చిత్రం 'గీతాంజలి' సినిమాకు ఈ చిత్రం సీక్వెల్‌గా రాబోతుంది. ఇక ఈ సినిమాలో శ్రీనివాస్ రెడ్డి కథనాయకుడిగా నటిస్తుండగా.. సత్యం రాజేశ్, షకలక శంకర్, అలీ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అంజలి 50వ సినిమాగా రానున్న ఈ చిత్రానికి కోన వెంకట్ కథ, స్రీన్ ప్లేను అందిస్తుండగా.. శివతుర్లపాటి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే కొత్త సంవత్సరం కానుకగా మూవీ నుంచి అంజలి ఫస్ట్ లుక్ పోస్టర్‌తో పాటు హీరో సునీల్ ఫస్ట్ లుక్‌లను విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. తాజాగా ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో పాడుబడిన బిల్డింగ్‌లో అంజలి, శ్రీనివాస్ రెడ్డి, సత్యం రాజేశ్, షకలక శంకర్, అలీ, సునీల్ ఉండగా.. పైకి దేనినో సీరియస్‌గా చూస్తున్నట్లు ఉంది. ఇక వీళ్ళందరూ ఎందుకు అలా చూస్తున్నారు అనేది తెలియాలంటే సినిమా రిలీజ్ వరకు వెయిట్ చేయాల్సిందే. ఎంవీవీ సినిమాస్ బ్యానర్‌తో కలిసి కోన ఫిలిం కార్పొరేషన్ బ్యానర్‌పై కోన వెంకట్ ఈ సినిమాను తెరకెక్కిస్తుండగా.. ప్రవీణ్ లక్కరాజు సంగీతం అందిస్తున్నాడు. తెలుగుతో పాటు తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**